సంపుటం 18 సంచిక 194 రిజిస్టరు నం. 45 స్థాపితం 1925

# గోలకొండపత్రిక

పైచిత్రాలు 19-8-1960 సంపాదకుడు: ఎన్. సరోత్తమరెడ్డి ఎం. ఎ. 4 పేజీలు: 7 పైసా పైసలు

## సమ్మెకాలంలో స్వచ్ఛంద సేవకులకృషి

న్యూఢిల్లీ, ఆగస్టు 18

సమ్మెకాలంలో అవసరసర్వీసులలో పనిచేయడానికి 1,27,899 మంది వ్యక్తులు స్వచ్ఛంద సేవకులుగా వచ్చారని, కేంద్ర దేశీయాంగ మంత్రి శ్రీ జి. బి. పంత్ రాజ్యసభలో ఈరోజు తెలియచేశారు. ఇటీవల సమ్మెలో అరెస్టుఅయిన కేంద్ర ప్రభుత్వోద్యోగుల సంఖ్య 17,780 అని, అస్సాం, జమ్ముకాశ్మీర్, మణిపూర్, అండమాన్స్, అక్కడివులు, మినికాయ్ అమిన్దివులు, హిమాచల్ ప్రదేశ్‌లలో ప్రభుత్వోద్యోగి ఎవ్వరూ అరెస్టుకాలేదని ఆయనచేసిన ప్రకటనలో ఉంది.

శ్రీ బాగుల్ కిషోర్ అడిగిన ప్రశ్నకు లిఖితంగా జవాబిస్తూ, కేంద్ర దేశీయాంగ మంత్రి ఈ సమాచారం తెలియచేశారు.

## మూడో ప్రణాళిక : ప్రభుత్వపరిశ్రమలు

న్యూఢిల్లీ, ఆగస్టు 18

మూడు ఉక్కుకర్మాగారాలతోసహా, కేంద్రప్రభుత్వపరిశ్రమలలో పెట్టిన పెట్టుబడి రూ. 78 కోట్లకు చాటుతుంది భారతీయరైల్వేలలో పెట్టినపెట్టుబడి, 195[illegible]-51లో రూ. 970 కోట్లనుంచి ఇప్పుడు సుమారు 1 560కోట్లకు, తృతీయప్రణాళికఅంతంనాటికి రూ.2 300కోట్లకు పెరుగుతుంది అప్పటికి ప్రభుత్వ రంగంలోని విద్యుత్తుసంస్థలలోని పెట్టుబడి రూ. 1,700 కోట్లకు పెరుగుతుంది. కేంద్ర ప్రభుత్వంక్రింద ఉన్న మరో 20 సంస్థలలోను పెట్టుబడి సుమారు రూ. 175 కోట్లు. (రైల్వేలవల్ల లభించే మొత్తం అలా ఉంగి) తృతీయ ప్రణాళిక నిర్వహణకు ప్రభుత్వ సంస్థలద్వారా రూ.44 కోట్లు సమకూరుతుందని అంచనా.

# అధికవ్యయంతో సరిహద్దుల సంరక్షణకు కేంద్రం కట్టుదిట్టాలు

## చైనా దురాక్రమణ ప్రమాదాన్ని ఎదుర్కోగలమని శ్రీ నెహ్రూ

### కమ్యూనిస్టుపార్టీ దేశ విద్రోహక విధానంపై విమర్శ

న్యూఢిల్లీ, ఆగస్టు 18

ప్రధాని నెహ్రూ రాజ్యసభలో విదేశ వ్యవహారాలపై జరిగిన చర్చకు నేడు జవాబిస్తూ సరిహద్దులో చైనా వలన కలగగల ప్రమాదాన్ని ఎదుర్కోడానికి ప్రభుత్వం ఏమి చర్యల్ని గైకొంటున్నదో వివరించకపోయినా యీ విషయమై జాగ్రత్తగా ఉన్నామనీ తీవ్ర చర్యల్ని తీసుకొంటున్నామనీ సభకు హామీ యివ్వగలనన్నారు.

"ఈచర్యలు నిర్దిష్టమైన స్థాయికి వచ్చినవి. ప్రమాదాల్ని ఎదుర్కొనగలమని హామీ యిస్తున్నవి"అని ఆయన నన్నారు. సైనికచర్యలే గాక పర్వతాలతోనిండిన సరిహద్దులో రోడ్ల నిర్మాణ కార్యక్రమాన్ని కూడ ప్రభుత్వం చేపట్టినది. ఇది చాల ఖర్చుతో కూడినది. అయినా ప్రభుత్వం దీనికి ప్రాధాన్యం యిచ్చింది. పబ్లిక్ వర్క్సు శాఖ సామాన్యంగా నిర్మించే సమయం కంటె మూడో వంతు సమయంలో యీరోడ్లు నిర్మించ బడుతున్నవి.

ఇండియా-చైనాల మధ్యగల సమస్యలు పరిష్కార మౌతాయని మద్రాసులో రాష్ట్రపతి వెలిబుచ్చిన ఆశాభావాన్ని డా॥ కుంజ్రూ ప్రస్తావించడాన్ని పేర్కొని రాష్ట్రపతి ఏమి చెప్పారు. ఆయనకు తనకుగల సంబంధాలేమిటి అనే అంశాన్ని చర్చించడం చిక్కుగా ఉంటుందన్నారు. "నా పేరు చెప్పకుండానే రాష్ట్రపతి ఆ విషయం చెప్పారు. ఆవిషయం నాకు తెలియదు అయినా ఆయన అలా చెప్పడం నాకు చాల సంతోషంగాఉంది"అని నెహ్రూ అన్నారు. మన సమస్య లేమైనా భూగోళం మారదు. మన పొరుగు దేశాలతో స్నేహసంబంధాల్ని కలిగి ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్రపతి అలా చెప్పిఉంటారు. అన్ని దేశాలపట్ల మనది స్నేహవైఖరే అయితే మనం నిజమని నమ్మిన సూత్రాన్ని వదులుకొంటామనికాదు. దేనినైనా వ్యతిరేకించినా శీతలయుద్ధాన్ని జరపం

చైనావారి అభూతకల్పన క్లెయిం ప్రాతిపదిక పై వారితో పరిశీలనలోనూ చర్చలు జరపరాదనే ప్రజా సోషలిస్టు సభ్యుని సూచన అసాధారణమైనదనీ, ఆపద్ధతిలో యుద్ధానికి తలబడాలనీ అన్నారు. కాని నాగరిక ప్రపంచంలో చర్చలకు దిగడమే సాంప్రదాయం రెండోవర్గం ఎంత తప్పుడు వైఖరిలో ఉన్నా చర్చించడమే శరణ్యం మరో మార్గం కానరాదు.

తమదేశానికి తిరిగి పోగోరే టిబెటన్లు వెళ్ళాలన్నదే ప్రభుత్వ విధానమన్నారు భారత దేశానికి వచ్చిన వారిని -నిరాయుధుల్ని చేసి- రానివ్వడం జరుగుతుంది అదేవిధంగా వెళ్ళే వారిని వెళ్ళనివ్వడం జరుగుతుంది.

టిబెట్‌లో యీ సంవత్సరం అధిక భాగం చాల కలతలున్నవి, అలాంటప్పుడు టిబెట్ సైనికీకరణ విషయమై సరియైన వివరాల్ని చెప్పడం కష్టమని నెహ్రూ అన్నారు.

నెహ్రూ తన గంటప్రసంగంలోనూ జాతి విద్రోహక, దేశభక్తిహితప్రచారానికి దిగిన భారతకమ్యూనిస్టుపార్టీని తీవ్రంగా విమర్శించారు వారి పత్రిక "న్యూఏజ్" చూస్తే వారివైఖరి స్పష్టమౌతుంది

చైనా పత్రికలలోని భారత వ్యతిరేక ప్రచారం, యు. 2 విమానోదంతం, భారత తటస్థవైఖరి, నిరాయుధీకరణ సమస్యను కూడ ఆయన ప్రస్తావించారు.

ఆయన సమాధానానంతరం సభ నోటిమాట ఓటుతో విదేశాంగ విధానాన్ని ఆమోదించినది

కమ్యూనిస్టు పార్టీని, అఖిల భారత శాంతి సంఘాన్ని నెహ్రూ విమర్శించడం ప్రధానికి కమ్యూనిస్టుపక్ష నాయకుడు భూపేశ్ గుప్తకు మధ్య ఘర్షణకు దారి తీసింది.

నెహ్రూ మాటలకు శ్రీ గుప్తా నిరసనతెలిపినప్పుడు కాంగ్రెసేతరసభ్యులు చప్పట్లుకొట్టారు. అయితే నెహ్రూ "న్యూఏజ్" కొందరు కమ్యూనిస్టులు ఇండియాకు వ్యతిరేకంగా అభ్యంతరకర ప్రచారానికి దిగలేదాఅని సవాలు చేశారు.

కలకత్తాలో శాంతిసంఘాధ్యక్షుడు యిటీవలచేసిన ప్రసంగాన్ని విమర్శిస్తూ యీదేశంలో ప్రేళ్లులేని మనుష్యులు విషయాన్ని సరిగా చూడలేరన్నారు.

చైనా పత్రికలు పంచశీలకు వ్యతిరేకంగా తీవ్రమయినప్రచారంచేస్తున్నవని నెహ్రూ అన్నారు. ఆ పత్రికలు ప్రభుత్వ విధానాన్నే ప్రతిబింబిస్తాయి.

అల్జీరియా పరిస్థితి శోచనీయంగా ఉందన్నారు. ఇంకా అల్జీరియా సమరం కొనసాగడం అల్జీరియా ప్రజలకు, ఫ్రాన్స్‌కు కూడ మంచిదికాదన్నారు. అల్జీరియాకు స్వాతంత్ర్యం యివ్వాలన్నారు.

యు-2 విమానోదంతం అణుయుద్ధానికి దారితీయకుండా చూసుకోవాలన్నారు. అది శిఖరాగ్ర సమావేశానికి ముందు జరిగి సోవియట్ వారిలో అనుమానాల్ని కలిగించినదన్నారు.

భారత దేశం సైనికకూటములకు దూరంగా ఉండి యుద్ధోన్మాదాన్ని అరికట్ట గల్గుతున్నదన్నారు.

నిరాయుధీకరణ ప్రయత్నాలుకొనసాగాలనేది భారత దేశ అభిప్రాయమన్నారు. దక్షిణాఫ్రికాజాతివిచక్షణ విధానాన్ని అరికట్టాలనే భావాన్ని కామన్వెల్తు దేశాలలో కలిగించానన్నారు. ఈసమస్య పరిష్కారంపైనే కామన్వెల్తు భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది.

## బెల్జియం దిగువ సభ నుండి మంత్రులవాకౌట్;

బ్రస్సెల్స్, ఆగస్టు 18

కాంగో సమస్యను చర్చించాలని యీవేళ బెల్జియం దిగువ సభ సమావేశమైనప్పుడు ఒక కమ్యూనిస్టు ప్రతినిధిలేని అమెరికా, బెల్జియంకాంగోమైనింగ్ కంపెనీకి మీరు (మంత్రులు) తొత్తులు అని పేర్కొడముతో ఆఫ్రికా వ్యవహారాల మంత్రి లేచి ఆక్షేపణ తెలిపి ఇది పార్లమెంటు మర్యాదకు భంగకరమంటూ ఇతరమంత్రులతోసహా వాకౌట్ జరిపాడు. దానితో సభా కార్యక్రమం నిలిపివేయవలసి వచ్చింది.

## ధుబ్రిలో కర్ఫ్యూ

### కత్తిపోట్లకు ఒకని మృతి

ధుబ్రి (అస్సాం), ఆగస్టు 18

గతరాత్రి చీకటిపడినతర్వాత ధుబ్రిలో అనేక కత్తిపోట్ల సంఘటనలు జరిగినఫలితంగా కర్ఫ్యూ విధించబడింది కూడా.

కత్తిపోట్లవల్ల శ్రీసరోజదాస్‌గుప్త అను వ్యక్తి ఆసుపత్రిలో మరణించాడు. ఆగస్టు 15 న రెండు చోట్ల కత్తిపోట్ల సంఘటనలు, మరికొన్ని దౌర్జన్యాలు జరిగిన పిమ్మట 144 సెక్షన్ విధించబడి ఉంది కూడా.

## జండా ఎగురవేసిన మూడేళ్ళ పసిబాలుడు

హైద్రాబాద్, ఆగస్టు 18

మలక్‌పేట కాలనీలో బాలుర ప్రైమరీ పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవం జరిగినప్పుడు మూడేళ్ళబాలుడు రవి రత్నకుమార్ పతాకాన్ని ఎగురవేశాడు. తరువాత చిన్నారిపాపలుజండాలుధరించి ముద్దుగా విన్యాసాలు చేశారు. బాలభారతి డైరెక్టర్ ఆర్. శామ్యుయల్ బహుమతులు పంచారు.

## మూడో ప్రణాళికలోకి 1800కోట్ల పెట్టుబడుల పద్దు బ్రాటోవరు

### లోకసభలో డిప్యూటిమంత్రి శ్రీ ఎస్. ఎన్. మిశ్రా వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 18

ద్వితీయ ప్రణాళికనుండి తృతీయ ప్రణాళికకు పెట్టుబడుల బ్రాటోవర్ పద్దు బదాపు 1800 కోట్లు ఉండగలదని అంచనా వేశారని కేంద్ర ప్లానింగ్ ఉపమంత్రి శ్రీ ఎస్. ఎన్. మిశ్రా లోకసభలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ అన్నారు.

ఈ బ్రాటోవరు పద్దులోగల 1800 కోట్లలో 800 కోట్లు పరిశ్రమలు, రవాణా కార్యక్రమాలక్రింద, మరో 700 కోట్లు ఇరిగేషన్ పవర్ కార్యక్రమాలక్రింద ఉంటున్నాయని ఆయన వివరించారు.

### ప్రాంతీయ సేన

రాజ్య సభలో ఒక ప్రశ్నకు రక్షణ మంత్రి శ్రీ కృష్ణమేనన్ జవాబిస్తూ కోరినప్పుడు ప్రాంతీయ సేనలోని వారు మామూలు సేనలో చేరి పని చేయాలనీ వారికి అప్పుడు సైనిక నిబంధనలన్నీ వర్తిస్తాయనీ చెప్పారు.

ప్రాంతీయ సైన్య తంతి తపాలా యూనిట్లకు చెందిన 1809మంది యిటీవలి సమ్మెకాలంలో ప్రభుత్వ నోటీసులను లక్ష్యపెట్టనందున వారిపై తీసుకున్నచర్యను శ్రీ మేనన్ సమర్థించారు.

ప్రాంతీయసేనలో స్వచ్ఛందతత్వం లేదా అన్న ప్రశ్న కాయన దేశం మొత్తంమీద సైనికులంతా స్వచ్ఛందతత్వంతో ఉన్నవారేనని దేశంలో బలవంతాన సైన్యంలో చేర్చబడిన వారు లేరని శ్రీమేనన్ చెప్పారు.

### పాలై బ్యాంకుపై చర్చ

పాలై బ్యాంకు వ్యవహారంపై లోకసభలో వచ్చేసోమవారంగాని మంగళవారంగానీ ఏర్పాటుచేస్తానని స్పీకర్ ఒక ప్రశ్న సందర్భంగా ప్రకటించారు. ఆర్థికమంత్రితో తానీవిషయంలో ఆలోచించగలనన్నారు. ఈ బ్యాంకును స్టేట్ బ్యాంకులో లీనంచేయాల్సిందిగా సూచిస్తూ 10 మంది ఎం. పి లు నేడు ప్రధానికి మెమోరాండం సమర్పించారు కూడా.

ప్రదేశ్ కార్యవర్గ అత్యవసర సమావేశం:-

## స్పష్టమైన సమస్యలేకుండా అనవసరంగా తెచ్చిన తీర్మానం త్రోసివేస్తూ రూలింగ్

### తనలేఖలువ్యక్తిగతంగావ్రాసినవనిముందేచెప్పాననిప్రదేశ్ అధ్యక్షునివివరణ: ఇకసర్వసభ్య సమావేశం ఏర్పాటునకై శ్రీ జె. వి. వర్గం ప్రయత్నాలు?

హైదరాబాదు, ఆగస్టు 18

ప్రదేశ్ ఎన్నికలకమిటీ వ్యవహారంపై కాంగ్రెసు అధ్యక్షునికి ప్రదేశ్ అధ్యక్షుడు లేఖ వ్రాయడాన్ని నిరసిస్తూ నేడు పి.సి.సి. అత్యవసర కార్యవర్గ సమావేశంలో ప్రతిపాదింపబడిన తీర్మానాన్ని అధ్యక్షుడు తన రూలింగ్ ద్వారా అనవసరమని త్రోసివేశారు. తర్వాత చర్యగా ఇక అత్యవసర పి. సి. సి. సర్వసభ్య సమావేశం ఏర్పాటునకై తీర్మాన ప్రతిపాదక వర్గం ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తున్నది.

నేటి కార్యవర్గ సమావేశానికి 24 గురు ప్రత్యేక హాజరాతులు. 33 మంది సభ్యులలో ఒక్క శ్రీ రాజా సాసిసారామరాజు తప్ప అధ్యక్షునితో సహా 32 మంది హాజరయ్యారు.

ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గ సభ్యులు పదిమంది కోరినందున ప్రత్యేకంగా యీవేళ జరుపబడిన కార్యవర్గ అత్యవసర సమావేశంలో ప్రదేశ్ ఎన్నికలకమిటీ ఎన్నికల వ్యవహారంపర్యవసానముగాఏర్పడిన వ్యవహారాలు కొంగటలకు పైగా చర్చించ బడ్డాయి. పి. సి. సి. అధ్యక్షుడు యీ వ్యవహారములో కాంగ్రెసుఅధ్యక్షునికి యితర కార్యవర్గ సభ్యులకు లేఖలు వ్రాసిన చర్యను నిరసిస్తూ శ్రీ జె. వి. నరసింగరావు ఒక తీర్మానం తెచ్చారు.

ఉపముఖ్యమంత్రి శ్రీ కొండా వెంకట రంగారెడ్డి చర్చలో పాల్గొంటూ తానుతీర్మానానికి అనుకూలుడనూ కాను, ప్రతికూలుడనూ కానని ప్రకటించినట్లు తెలుస్తున్నది.

కాంగ్రెసు అధ్యక్షునికి కార్యవర్గ సభ్యులకు ప్రదేశ్ అధ్యక్షుడు వ్రాసిన లేఖలకు ప్రదేశ్ కార్యవర్గం బాధ్యత వహించదు" అన్నది శ్రీ జె-వి- నరసింగరావు తెచ్చిన తీర్మానం-

చర్చలో తీర్మానాన్ని అనుకూలిస్తూ ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి మాట్లాడారు- వ్యతిరేకిస్తూ ముఖ్యమంత్రి శ్రీ డి- సంజీవయ్య పి-డబ్ల్యు-డి- మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, శ్రీ పగిడాల కోటయ్య, శ్రీమంథెన వెంకట్రాజు, శ్రీ తిరుమలరావు మాట్లాడారు

సమావేశానంతరం పి-సి-సి- అధ్యక్షులు శ్రీ నరోత్తమ రెడ్డివిలేఖరులతో మాట్లాడుతూ ఏసమస్యకొరకు యీ అత్యవసరసమావేశము కోరబడిందో ఆసమస్యముందు చర్చింపబడాల్సి ఉంటుంది- పాయింటాఫ్ ఆర్డర్ తెలుపడగా ముందు గత సమావేశ చర్యాధ్రువీకరణ జరగాలని రూలింగ్ ఇచ్చానని ఆపద్ధతిప్రకారమే నేటిసమావేశం రిగిందనీవివరించారు కొందరుసభ్యులు తానువ్రాసిన లేఖల్ని చదవాల్సిందిగా కోరగా తానందుకుఅంగీకరిస్తూ తమ డిమాండు ఏమిటో స్పష్టంగాపేర్కొంటూ తీర్మానాన్ని తేవలసిందిగావారిని కోరానన్నారు- సమావేశంముందు చర్చనీయాంశం అంటూ ఒక స్పష్టమైన విషయంలేనందున సమావేశాన్ని కోరినప్పుడుకూడా స్పష్టంగా అంశం పేర్కొనబడనందున ఎవ్వరూ ఒక స్పష్టాంశంపై చర్చనుజరిపే పరిస్థితిలో లేరని శ్రీ నరోత్తమరెడ్డి చెప్పారు-

తర్వాత శ్రీ నరోత్తమరెడ్డి తాను వ్రాసిన లేఖల్ని చదివారు-

జూలై 28 న ఎప్పుడో తాను వ్రాసిన లేఖలపై ఇప్పటితీర్మానం తానిదివరకు కావించిన స్పష్టీకరణకు ప్రతిరూపమే కాబట్టి తాను తీర్మానం అనవసరమని త్రోసివేస్తూ రూలింగ్ ఇవ్వగా కొందరు సభ్యులు ఆక్షేపణ తెలిపారట. తాను ఎన్నికల కమిటీ ఎన్నికలను అధ్యక్షత వహించడంపట్లనే పైకమాండు ప్రాతికూల్యం తెలిపినందున శ్రీ నరోత్తమ రెడ్డి యీ ఫిర్యాదు ప్రదేశ్ అధ్యక్షునిపైనే గాని కార్యవర్గంపైకాదు గనుక తనచర్యను సమర్థించుకోడానికి తానే తగిన వ్యక్తినని అన్నారు- ఈ అభిప్రాయాన్ని పైకమాండు అంగీకరించినా ఎన్నికరహస్యం నిలుపబడలేదన్న కారణముతో ఎన్నికరద్దుచేయబడిందన్నారు. కాంగ్రెసు నియమావళిని వ్యాఖ్యానించడములోను ఇతర విషయాల్లోనూ కాంగ్రెసు కార్యవర్గము ఉన్నత వ్యవస్థ గనుక ప్రజాస్వామిక హక్కు ప్రకారము కాంగ్రెసు అధ్యక్షుని నిర్ణయముపై (ప్రదేశ్ ఎన్నికల కమిటీ రద్దు) తాను కార్యవర్గానికి వ్రాసుకున్నానని శ్రీ నరోత్తమరెడ్డి వివరించారు. ఇందులో కాంగ్రెసు అధ్యక్షుని ప్రతిష్ఠను క్రిందు పరిచే ఉద్దేశమేమీ తనకు లేదని ఆయన స్పష్టపరిచారు.

తాను వ్యక్తిగతహోదాతోనే తప్ప కార్యవర్గం తరపున ఆలేఖల్ని వ్రాయలేదని ఇంతకు పూర్వమే స్పష్టం చేశానను కాబట్టి యీతీర్మానం అనవసరమంటూ పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ నరోత్తమరెడ్డి రూలింగ్ ఇచ్చారు. దానిపై 16 మంది కార్యవర్గ సభ్యులు అధ్యక్షుని రూలింగ్‌ను తాము ఆక్షేపిస్తూ వ్రాతపూర్వకంగా ఒక పత్రం అధ్యక్షునికిఅందజేసినట్లుతెలుస్తున్నది.

ఆక్షేపణ పత్రంపై సంతకాలు చేసిన వారువీరు: శ్రీయుతులు జె-వి- నరసింగరావు, వి-బి- రాజు, పి- తిమ్మారెడ్డి, ఎస్- ఆర్- వెంకటేశం, జె- వెంగళరావు, కూర్మయ్య, జి- బ్రహ్మయ్య, కె- వెంకటరామారావు, వాసుదేవనాయక్, మీర్ మహ్మదఖాన్, జె- పొన్నారావు, ఎస్- నారాయణప్ప, ఎన్. సంజీవరెడ్డి, పి-నరసింగరావు, బి-రంగారెడ్డి, శ్రీమతి శాంతాబాయి,

తమతీర్మానాన్ని అధ్యక్షుడు నిరాకరించడంతో తీర్మానప్రతిపాదక వర్గంవారు తర్వాత చర్యను గురించి తమలోతాము ఆలోచనలు ప్రారంభించారు. సమావేశం రాత్రి చాలా పొద్దుపోయినవరకూసాగుతూనేఉంది అధ్యక్షుడు కార్యవర్గ సభ్యుల్లో మెజార్టిఅభిప్రాయాన్ని నిర్లక్ష్యపరిచినట్లు వీరు వాదిస్తున్నారు-

శ్రీ జె-వి-తమ నిర్ణయాన్ని రేపు ప్రకటిస్తామన్నారు.

పి-సి-సి- సర్వసభ్య సమావేశంలో పాల్గొనే సభ్యులసంఖ్య 302 ఉండిదీన్ని సమావేశపరచడానికై అవసరమైన 25 మంది సభ్యుల సంతకాలతో రిక్విజిషన్ సిద్ధంగా ఉన్నట్లుకూడా ఆ వర్గంవారు ఒకరుఅంటున్నట్లు తెలుస్తున్నది

## మణిపూరు రాష్ట్రం ఏర్పడదు

### ప్రాంతీయ సంఘం అధికారాలు ఆలోచించవచ్చునట

న్యూఢిల్లీ, ఆగస్టు 18

మణిపూర్ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడదనీ అయినా చీఫ్ కమిషనర్‌తో సమాలోచించి పరిశీలిస్తుందనీ ఈవేళ రాజ్యసభ పరిశీలన సమయంలో కేంద్ర హోం మంత్రి శ్రీ పంత్ చెప్పారు. ఈ పరిశీలన ప్రాంతీయమండలి అధికారాలను విస్తరించేవరకేనని కూడా ఆయన అన్నారు.

మణిపూర్‌లో బాధ్యతాయుత పరిపాలనస్థాపనకై జరిగినఉద్యమంలో 466 మంది అరెస్టు అయ్యారనీ, 317 మందిని ప్రాసిక్యూట్ చేశారనీ ఆయన చెప్పారు

## భద్రతకైసమితి సేనకు కాల్పుల అనుమతి

### లియొపాల్డ్ విలీలో కెనడా అధికారులపై జరిగిన దౌర్జన్యందృష్ట్యా ఉత్తర్వు

లియొపాల్డువిలీ, ఆగస్టు 18

లియొపాల్డువిలీ విమానాశ్రయాన్ని కాపాడుతున్న సమితి సేనలు అవసరమైతే భద్రతనిమిత్తం కాల్పులు జరపాల్సిందిగా ఆదేశాన్ని పొందాయి.

ఈఉదయం మెషిన్‌గన్‌లుధరించిన కొందరు కాంగోసైనికులు విమానాశ్రయంలో ప్రవేశించి ఒకకెనడియన్ సైనికాధికారిని ఒక విమానంనుండి కాయెసెట్‌తో క్రిందకుత్రోసి మరో ఐదుగురిని నేలమీద ప్రాణాచారం పడజేసి సోదాకు గురిచేసిన సంఘటన అనంతరంయీఉత్తర్వులుఇవ్వబడ్డాయి

ఈసంఘటనపై చర్చించడానికి కెనడా విదేశాంగమంత్రి హోవర్డు గ్రీన్ డాగ్‌హామర్షెల్డురు కలువనున్నాడు.

కాంగోలో పరిస్థితులు అభివృద్ధి చెందకపోతే సమితిసేనలు అక్కడ పనిచేయడం అసాధ్యంకాగలదని యీవేళ డాగ్ భద్రతాసంఘాన్ని ఉద్దేశించి ఒకహెచ్చరిక చేశాడు. ఈవేళ డాగ్‌నుకలిసిన భద్రతాసంఘాధ్యక్షుడు అర్మర్డుబెర్మోర్డు (ఫ్రాన్స్) యీవారాంతానికిగాని భద్రతాసంఘసమావేశం ఏర్పాటుకాదని సూచించాడు. బహుశా రేపు సాయంత్రానికి న్యూయార్క్‌చేరుకొనే కాంగోప్రతినిధివర్గం రాకమునుపే సమావేశం జరుగవచ్చు. ఆఫ్రోఏషియా వర్గాలు కూడా శనివారం సమావేశం జరపాలని సూచించారట.

## సరిహద్దుల్లో రోడ్ల నిర్మాణానికి రు 13.5 కోట్లు

### లోకసభలో అదనపు డిమాండ్ల బిల్లు

న్యూఢిల్లీ ఆగస్టు 18

సరిహద్దులలో రోడ్ల నిర్మాణానికి 60-61 లో సాధారణ ఖర్చు క్రింద 13. 5 కోట్లు కావాలని నేడు లోకసభలో సమర్పించిన అదనపు డిమాండ్ల బిల్లులో కోరబడినది

సరిహద్దు రోడ్ల అభివృద్ధి బోర్డు కయ్యేరివెన్యూ ఖర్చురు. 7.5 లక్షలు కూడ యిందులోనే చేర్చబడినది

జమ్మూకాశ్మీర్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరప్రదేశ్ ఈశాన్య రాష్ట్రీయం, సిక్కిం మొదలగు సరిహద్దు ప్రాంతాలలో రోడ్ల నిర్మాణం, నిర్వహణను కొనసాగించే వివిధ సంస్థల కార్యక్రమాన్ని సమన్వయపరచేందుకు ఒక బోర్డును గత మార్చినెలలో కేంద్ర ప్రభుత్వం ఏర్పరచినది. ఈ బోర్డు నేరుగా నిర్వహించబడే సంస్థ ఒకటి ఈ ప్రాంతాలలో నిర్మింపబడే కష్టతరమైన పనులను పర్యవేక్షించగలదు.

సరిహద్దు రోడ్ల నిర్మాణానికి మొదట బడ్జెట్‌లో రు 1. 5 కోట్లను మాత్రమే కేటాయించివుండిరి.

## రిపబ్లికన్ పార్టీప్రదర్శనలమధ్య కొత్తగుజరాత్ అసెంబ్లీ ప్రథమ సమావేశప్రారంభం

### పోలీసులచే బెత్తాల ప్రయోగం; ఒక ఎం.పి,ఒక ఎం.ఎల్.ఏ.మరో 40మందిఅరెస్టు

అహ్మదాబాద్, ఆగస్టు 18

గుజరాత్ అసెంబ్లీ ప్రథమ సమావేశం యీవేళ ప్రదర్శనలు బెత్తాలప్రయోగం వాతావరణంలో జరిగింది.

గ్రామాల్లో భూములిస్తానని వారికి భూములివ్వాలనీ, గుజరాత్‌లో పెడ్యూల్డు తరగతులవారి సంక్షేమానికై శ్రద్ధాపూర్వక చర్యలు గైకొనాలంటరానితనాన్ని రూపుమాపాలనీ కోరుతూ యీవేళ గుజరాత్ ప్రథమ అసెంబ్లీ బడ్జెట్ సమావేశం జరిగే స్థలంలో ప్రదర్శనలు తలపెట్టిన రిపబ్లికన్ పార్టీవారుతదితరులపై పోలీసులు బెత్తాలు ప్రయోగించారు.

బెత్తాలతో కొట్టినతరువాత జనం తగిన్లేతగ్గి రాళ్ళు ఇటుకలు తెచ్చి పోలీసులపై విసిరారు. 8మంది పోలీసులు గాయపడగా వారిలో ముగ్గురిని ఆసుపత్రిలో చేర్చారు.

గుజరాత్‌అసెంబ్లీ ప్రథమసమావేశం యీవేళ సివిల్ ఆసుపత్రి ఆవరణలో జరిగినప్పుడు రిపబ్లికన్‌పార్టీ వారు ఒక త్రోవుడుబండిపై కీ-శే- అంబేద్కర్ ఫొటోను ఉంచుకొని పోలీసుబందోబస్తును ధిక్కరించుకొని అసెంబ్లీఆవరణలో ప్రవేశించ ప్రయత్నించగా యీసంఘటన జరిగింది.

సాయింత్రం పరిస్థితి ప్రశాంతంగానే ఉన్నదట. ఈప్రదర్శనల సందర్భంగా రిపబ్లికన్ పార్టీ నాయకుడు శ్రీ కిరసవదాస్ పార్మార్ ఎం.పి.), జయంత్ పాండ్యా (ఎం ఎల్ ఏ.)లతో పాటు 42మంది అరెస్టయ్యారు.

ఈవేళ గుజరాత్ అసెంబ్లీ సమావేశము ప్రారంభమైనప్పుడు మొత్తం 182మంది సభ్యుల్లో 124 మంది ప్రమాణస్వీకారంచేశారు. తాత్కాలికస్పీకర్‌గా శ్రీ కల్యాణజీమెహతా వ్యవహరించారు. ఒకసభ్యుని రాజీనామావల్ల ఒకస్థానం ఖాళీఉంది. అనారోగ్యంవల్ల ముఖ్యమంత్రి శ్రీ జీవరాజ్ మెహతా హాజరుకాలేదు.

## మునుపటి కన్నా దేశ ఆహార పరిస్థితి మేలు

### అతివృష్టి, అనావృష్టి సమస్యలున్నప్పటికీ ఖారిఫ్ పంట మంచిగా ఉండగలదని శ్రీపాటిల్

మద్రాసు, ఆగస్టు 18

దేశంలో ఆహారపరిస్థితి కొన్ని నెలలక్రితంకన్న యిప్పుడు బాగుపడిందనీ యీస్థితి ముందు కొనసాగగలదనీ కేంద్రాహార మంత్రి శ్రీ ఎస్.కె.పాటిల్ దక్షిణభారత రోలర్ ఫ్లోరుమిల్స్ సంఘ ద్వితీయవార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ చెప్పారు.ప్రకృతివైపరీత్యాలవల్ల కలిగే నష్టాలన్ని లెక్కకట్టుటనే తాను యీ అభిప్రాయ వెల్లడిస్తున్నట్లు శ్రీపాటిల్ చెప్పారు.

దేశం మొత్తంమీదఆహారధాన్యాల సప్లయి పరిస్థితికూడా చాలాసంతృప్తికరంగాఉన్నట్లు కేంద్రాహారమంత్రి వెల్లడించారు మార్కెట్లలో ధాన్యం కావలసినంత ఉందనీ, ధరలుకూడా అంత ఎక్కువగాలేవనీ ఆయన తెలిపారు. కొన్నిచోట్ల అతివృష్టి మరికొన్నిప్రాంతాలలోఅనావృష్టిఉన్నప్పటికీ మొత్తంమీద వాతావరణం అనుకూలముగానే ఉందని చెప్పాలనీ వచ్చే రెండు నెలల్లో కూడా మంచి వాతావరణముంటే ఖారిఫ్ పంట ఎక్కువొక్కగా లభించగలదనీ శ్రీపాటిల్ ఆశించారు.

అమెరికానుండి లభించే 16 మిలియన్ టన్నులగోధుమ, మిలియన్ టన్నుల బియ్యంద్వారా దేశములో రిజర్వు స్టాకుపరిస్థితి అభివృద్ధిచెందుతుందని ఆయనఅన్నారు. ఈబఫర్ స్టాక్‌వల్ల మార్కెట్‌లో ధరలమీద కొంత ప్రభావం ఉండగలదన్నారు. మార్షల్ ప్లాన్ తరువాత ఇండియాతో జరిగినంత పెద్ద ఒప్పందం అమెరికా ఎవరితో చేసుకోలేదనీ భారతీయులంతా అమెరికాకు యీవిషయంలో కృతజ్ఞులనీశ్రీపాటిల్ అన్నారు.

ఆహార మండలాల్నిగురించి ప్రస్తావించి శ్రీపాటిల్ గోధుమల విషయములో మండలాల ఆవశ్యకత లేకన్నారు. గత కొన్ని నెలలుగా గోధుమ ధరలు తగ్గాయని ఆయనచెప్పారు. బియ్యం ఉత్పత్తి కూడా అధికంగానే ఉందనీ బియ్యానికైనా మండలాల ఏర్పాటు అవసరమనితాను భావిస్తున్నప్పటికీ తానే స్వయంగా నిర్ణయంగైకొనజాలననీ ఒకసారి గోధుమ మండలాలు తొలగించబడితే బియ్యము మండలాలుకూడా తొలగించడానికి దారి ఏర్పడుతుందనీ శ్రీ పాటిల్ అన్నారు.

## ట్రాక్టర్లు ఉత్పత్తిచేసే మరో రెండు ఫ్యాక్టరీలు

లైసెన్సులు ఇవ్వబడినట్లు

లోకసభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 18

పంచవర్ష ప్రణాళికలో ట్రాక్టర్ల అవసరాల్ని తీర్చడానికిగాను వాటిని తయారుచేసే ఫ్యాక్టరీల్ని మైసూర్‌లో ఒకటి, గుజరాత్‌లో ఒకటి—మొత్తం రెండుసంస్థలకు లైసెన్సు ఇవ్వబడినదని సెంట్రల్ పరిశ్రమల మంత్రి శ్రీ మనుభాయి షా నేడు లోకసభలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ చెప్పారు.

గత సంవత్సరం లైసెన్సు యివ్వబడిన ఒక బొంబాయిసంస్థ, ఒక మద్రాసు సంస్థ త్వరలో ఉత్పత్తిప్రారంభిస్తాయని మంత్రి అన్నారు.

## రిజర్వాయరులో మునిగి 14 గురి మృతి

మాడ్రిడ్, ఆగస్టు 18

సాంతండర్ రాష్ట్రంలోని రియోకిన్ వద్ద ఒక చిన్న రిజర్వాయర్‌లో మునిగి సుమారు 14గురు ప్రజలు చనిపోయినట్లు యిక్కడికి చేరిన వార్తల వలన తెలుస్తున్నది. ఆవరదలకు అనేక ఇండ్లు, చెట్లు కొట్టుకొని పోయినవి.

## నూలుధర తగ్గింపు

దక్షిణభారత మిల్లుయజమానుల సంఘం ప్రకటన

కోయంబత్తూరు, ఆగస్టు 18

నూలు ధరను తగ్గించడానికి దక్షిణ భారత మిల్లు యజమానుల సంఘం వారు ఆమోదించారు. నిన్న ఒక ప్రకటనచేస్తూ నూలుధర నిన్నటి నుండే తగ్గించబడుతున్నదని వారు చెప్పారు.

## దక్షిణ కొరియా ప్రధానిత్వం

మొదటి నామినేషన్‌కు ప్రతినిధులసభ తిరస్కారం

సియోల్, ఆగస్టు 18

దక్షిణ కొరియా కొత్త అధ్యక్షుడు యూన్‌బోఘన్ ప్రధానిత్వానికి కావించిన నామినేషన్‌ను దక్షిణ కొరియా ప్రతినిధులసభ నిన్న తిరస్కరించింది. మరో ఐదు రోజుల్లో అధ్యక్షుడు మరో నామినేషన్ చేయాలి.

నిన్న ప్రతినిధులసభ కిండోయాన్ నామినేషన్‌ను తిరస్కరించిన తరువాత అధ్యక్షుడు నేడు డా॥ జాన్ చాంగ్‌ను నామినేట్ చేశాడు. ఈతడు డెమోక్రాటిక్ పార్టీ నాయకుడు, సింగ్మన్‌రీ ప్రభుత్వ తీవ్ర వ్యతిరేకి.

## దేవరకొండ తాలూకాలో తీవ్రకాటక స్థితి

బావుల్లో, చెరువుల్లో నీళ్లులేవు

పశుగ్రాసానికి కటకటకూడా

దేవరకొండ, ఆగస్టు 18

పెదఅడిశర్లపల్లి గ్రామపంచాయతి సర్‌పంచ్ శ్రీ కంచకూరి చంద్రమౌళి ఇలా వ్రాస్తున్నారు:

దేవరకొండ తాలూకా అసలు వెనకబడి ఉన్నది. ఈ తాలూకాలో చెప్పుకోతగ్గ నీటివనరులు లేకపోయినప్పటికి రెండు చెరువులుకలవు. పెద్దది రెండ్ర ప్రాజక్టు ఈ చెరువు క్రింద సాగు అయ్యేభూమి దాదాపు పదివేల యెకరములు, రెండవది పెండ్లిపాకులచెరువు దీని క్రింద సాగుభూమి దాదాపు పదివేల యెకరములు కలదు. తాలూకాలో మిగతా తరిభూములు యెక్కువ భాగము బావులతో సేద్యమయ్యేవే. యెక్కువభూమి మెట్టపంట ఈ సంవత్సరము తొలకరి వర్షాలవల్ల సజ్జ, జొన్న పునాస పంటలకు విత్తనము. రోహిణి మృగశిరా కార్తెలలో వేసిన చెరువుల నీళ్ళువిడువడమువల్ల తుకాలు పోసిరి. బావుల క్రిందకూడ నాటినుండి నేటివరకు బొత్తిగా వర్షము లేనికారణాన పైర్లు పూర్తిగా దెబ్బతిన్నవనే చెప్పవచ్చు. అనుదాలు విత్తనముతోనే లొంతపురుగుమూలముగా ముప్పాతికవంతు పాడయ్యెను. చెరువుల్లో నీళ్ళు లేమివల్ల నాట్లకు దొరికినవరి వదులుకోవలసివచ్చినది. రెండ్లిపాకుల చెరువులో మాత్రము వారము రోజులకు పరిపోయే నీళ్ళుమాత్రముకలవని అధికారవార్తలవల్ల తెలియుచున్నది ఈ చారములోనైనా వానలుకురిస్తే పాతికవంతు పంట అయినా దక్కగలదు. పశుగ్రాసము కరువైపోయి పరిస్థితి కూడా. ఖరీదుకు కూడా పశుగ్రాసం పరిసరాలలో దొరుకుటలేదు. ప్రతి సంవత్సరము ఈ మాసములోనే తిండిగింజలుకొరత ధరల ఆధిక్యత, పైపెచ్చు యీ కాటక స్థితి యిప్పుడు మరింత ప్రుంగదీస్తున్నది కావున ఆ తాలూకా అధికారులు ప్రభుగ్రాసము తెప్పించి అప్పుల రూపేణా నైనాఇచ్చి రైతులకు తోడ్పడాలని కోరుతున్నాను.''

శార్వరి సం॥ శ్రావణ బ॥ ద్వాదశి ఉ 8-57 పునర్వసు రా 10-3 ఉ వ 8-36 మొ: 10-24 వరకు (శాలివాహన శకము: 23-5-1882) 196.) ఆగస్టు 19 శుక్రవారము

"అవుపేహారముం గృషియు స్వపరణలును పసులపోంపునన యట్లగుటన్ భువిం బసులు గలుగు కాంపుల నవనీశుఁడు గన్న ప్రజల యట్లరయఁ దగున్."

-భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 3280

1960 ఆగస్టు 19

శుక్రవారము

## ఆహారధాన్యాల ధరలు

ఈవారము భారత ప్రధాన మంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూగారు పత్రికా విలేఖరులతో మాట్లాడుచు, అనేక సమస్యలను గూర్చి తమ అభిప్రాయాలను తెలిపియున్నారు. ఈ సందర్భమున ఆహారధాన్యాల ధరలనుగూర్చి ఒక పత్రికా విలేఖరి అడిగిన ప్రశ్నకు సమాధానము చెప్పుచు రైతు దెబ్బతినునంతగా ఆహారధాన్యాల ధరలు దిగకూడదని తెలిపియున్నారు. ఈ విషయమై యింతకు పూర్వము మేము అనేక పర్యాయములు ఉద్ఘాటించియున్నాము. రైతుకు గిట్టుబాటైన ధర అనివార్యముగా లభించవలసి యుండును. మన దేశములో సాధారణ రైతుయొక్క పరిస్థితి యేమాత్రమును తృప్తికరముగా లేదు. తన కుటుంబ అవసరాలనుకష్టములేకుండు నట్లుగా తీర్చుకొనగలశక్తి సాధారణ రైతాంగమునకు తక్కువనియే చెప్పవలసియున్నది. తన పిల్లలకు యితర వృత్తులను అవలంబించుచున్న వారి పిల్లలకువలెనే విద్యాభ్యాసము చేయించగల అవకాశాలు సాధారణ రైతుకు తక్కువ. ఇందుకు తోడుగా విపరీతమైన ఋణభారము వలన రైతు ఆర్థిక పరిస్థితిని కనుబొమ్మలమీద వెంట్రుకలు యథాప్రకారముగా నుండుట జరుగుచున్నది. అందుచేత రైతుకు గిట్టుబాటైన ధరను లభింపజేయవలసిన ఆవశ్యకతనుగూర్చి ప్రత్యేక శ్రద్ధను తీసికొనవలసిన అవసరము యెంతయో కలదు.

పట్టణాలలో నివసించు ప్రజల సమస్యలను, యిబ్బందులనుగూడ యీ సందర్భమున గమనించక తప్పదు. పరిమితమైన ఆదాయాలతో సంసారములను గడపుకొను పట్టణవాసులకు ధరలలో యేమాత్రము పెరుగుదల జరిగినప్పటికిని, మిక్కిలి యిబ్బందిగానుండగలదని నిస్సందేహముగా చెప్పవచ్చును. అందుచేత ప్రభుత్వము సరసమైన ధరలకు పరిమిత ఆదాయాలుగల పట్టణవాసులకు ఆహారధాన్యాలు లభింపజేయు విషయమై ప్రత్యేకమైన సదుపాయాలను గావించుటకు తగు యేర్పాటులు చేయవలసియుండును. ప్రస్తుతము పట్టణాలలో విపరీతముగా ఆహారధాన్యాల ధరలు పెరిగిపోవుచున్నవి. కాని యీ అధిక ధరల లాభము పేదలైన రైతులకు మాత్రము కలుగుటలేదని నిస్సందేహముగా చెప్పవచ్చును. మధ్యవర్తులైన వర్తకులకు యీ అధిక ధరలవలన లాభము కలుగుచున్నదను సత్యము అందరికి తెలిసియే యున్నది. అనగా ఒకవైపున రైతుకు గిట్టుబాటైన ధర లభించకపోవుటయు, మరొకవైపున పట్టణాలలోని పరిమిత ఆదాయాలుగల ప్రజానీకానికి అధిక ధరలను చెల్లించవలసి వచ్చుటయు యీనాడు మన ముఖ్య సమస్యలుగా నున్నవి. అందుచేత మధ్యవర్తుల అక్రమలాభార్జనపరాయణత్వము నుండి ప్రజలను తప్పించుటకు అవసరమైన మార్గములను అన్వేషించ వలసియుండును.

ఈనాడు వ్యవసాయ వృత్తి జీవనాధారము కలిగిన వారు అనేక సమస్యలను యెదుర్కొనవలసి వచ్చుచున్నది. వ్యవసాయ కార్యకలాపాలకు కావలసిన సాధన సామగ్రియొక్క ధరలు గూడ విపరీతముగా పెరిగిపోయినవని తెలియుచున్నది. ఈ పెరుగుదల యొక్క ప్రభావము ధాన్యాల ధరలపైనగూడ పడక తప్పదు. అందుచేత రైతుకు గిట్టుబాటైన ధర లభించకపోవుటయు, మరొకవైపున పట్టణాలలోని పరిమిత ఆదాయాలుగల ప్రజానీకానికి అధిక ధరలను చెల్లించవలసి వచ్చుటయు యీనాడు మన ముఖ్య సమస్యలుగా నున్నవి. అందుచేత మధ్యవర్తుల అక్రమలాభార్జనపరాయణత్వము నుండి ప్రజలను తప్పించుటకు అవసరమైన మార్గములను అన్వేషించ వలసియుండును.

ఈనాడు వ్యవసాయ వృత్తి జీవనాధారము కలిగిన వారు అనేక సమస్యలను యెదుర్కొనవలసి వచ్చుచున్నది. వ్యవసాయ కార్యకలాపాలకు కావలసిన సాధన సామగ్రియొక్క ధరలు గూడ విపరీతముగా పెరిగిపోయినవని తెలియుచున్నది. ఈ పెరుగుదల యొక్క ప్రభావము ధాన్యాల ధరలపైనగూడ పడక తప్పదు. అందుచేత రైతుకు గిట్టుబాటైన ధర లభించకపోవుటయు, మరొకవైపున పట్టణాలలోని పరిమిత ఆదాయాలుగల ప్రజానీకానికి అధిక ధరలను చెల్లించవలసి వచ్చుటయు యీనాడు మన ముఖ్య సమస్యలుగా నున్నవి. అందుచేత మధ్యవర్తుల అక్రమలాభార్జనపరాయణత్వము నుండి ప్రజలను తప్పించుటకు అవసరమైన మార్గములను అన్వేషించ వలసియుండును.

తగిన రోడ్డు సౌకర్యాలు లేనందువలన, తన గ్రామములో డబ్బుగలిగి అక్రమలాభార్జన పరులైన మధ్యవర్తులకు చాల తక్కువ ధరకు ధాన్యమును అమ్ము పరిస్థితి రైతు కుతప్పిపోవలసియుండును. వ్యవసాయ కార్యకలాపాల ప్రారంభము నుండి అడుగడుగున అప్పుచేయవలసిన పరిస్థితి రైతును తప్పిపోవలసియుండును. ఈనాటికి విత్తనాలకు కావలసిన ధాన్యమును గూడ సాగుకు తెచ్చుకొనుట మన గ్రామాలలో సాధారణముగాజరుగు సంఘటన; సక్రమముగా పంటలు పండుట అన్నిటికన్న మిక్కిలి అవసరము. అన్ని పంటలు సరిగా పండినచో, పరిస్థితి చాల మెరుగు కాగలదు. అతివృష్టి, అనావృష్టి బాధలతో ఒకపంట పండినచో, రెండవ పంట పండకపోవుట సర్వసామాన్యముగా జరుగుచున్న సంఘటనలు. అందుచేత రైతు యెదుర్కొనుచున్న యిబ్బందులను గమనించి వానిని తొలగించుట సంపూర్ణమైన కృషి జరుగవలసి యుండును. ఈ కృషి విజయవంతమైనచో ఆహారధాన్యాల ఉత్పత్తిలో పెరుగుదల సంభవించగలదు. ఏ పరిస్థితులలో నైనను రైతుకు గిట్టుబాటైన ధర లభించుట మిక్కిలి ఆవశ్యకమని నిస్సందేహముగా చెప్పవచ్చును.

## చైనాధికారులప్రతినిధివర్గంరాక

న్యూఢిల్లీ, ఆగస్టు 18

చైనావిదేశాంగశాఖలోని ఆసియా వ్యవహారాల డైరెక్టర్ చాంగ్ లెన్‌చెన్ నాయకత్వాన 7 గురు సభ్యులుగల చైనా అధికారుల ప్రతినిధివర్గం చైనా-ఇండియా సరిహద్దు వివాదచర్చల నిమిత్తం గతరాత్రి న్యూఢిల్లీ చేరింది.

# ఆనందోత్సాహాలతో నగరం నలుమూలలా ఆగస్టు 15 వేడుకలు

హైద్రాబాద్, ఆగస్టు 18

భారత స్వాతంత్ర్య త్రయోదశ వార్షికోత్సవం ఆంధ్రప్రదేశ్ రాజధాని నగరంలో ప్రతివాడలోనూ మహోత్సాహంతో జరుపబడింది. రాష్ట్రీయ నాయకులు, స్థానిక నాయకులు దేశ స్వాతంత్ర్య పరిరక్షణకు సర్వులూ సంసిద్ధులు కావలసిన ఆవశ్యకతను గురించి ఉద్బోధించారు. నగరంలోనే కాక అనేక గ్రామాలనుండి, జిల్లాల కేంద్రాలనుండి స్వాతంత్ర్య దినోత్సవ వార్తలు అనుదినం అందుతున్నాయి.

తెలంగాణ భారతసేవక సమాజము వారు నడుపుచున్న మల్లేపల్లి పైలటు కేంద్రములో జాతీయ పతాకమును భారతసేవక సమాజాధ్యక్షులు శ్రీ యస్. వి. జగన్నాథరావు రాజా ఎగురవేయుచు చానిపాక్షిముఖ్యమును గూర్చియు, భారత స్వాతంత్ర్య దినమును గూర్చియు తెలిపిరి. ఐ. సి. యస్. డబ్లియు యొక్క మల్లేపల్లి శాఖాధ్యక్షులు శ్రీ మహ్మద్ సుల్తాను పతాకగౌరవమును గూర్చి ఉద్బోధించిరి.

మధ్యాహ్నము బహుమాన ప్రదానోత్సవము జరిగెను. సభా ప్రారంభమునకు ముందు, సభాధ్యక్షులు వైద్యశాఖా మంత్రి శ్రీ పి. వి. జి. రాజు, తదితర ప్రముఖులును, సంఘము కేంద్రము పని చేయుచున్న మురికిపేటను చూచి వచ్చిరి. హోంశాఖామంత్రి శ్రీ యం. నరసింగరావు పైలట్ కేంద్రమువారు మురికిపేట యొక్క అభివృద్ధికి చేయుచున్న పలు ముఖ్యకృషినిగూర్చి వివరించిరి. ఒక గుప్తదాత గత 2 సంవత్సరములలో 5000 రూ. వంతున 2 విరాళములొసగుచున్నారనియు, శ్రీ బద్రి విశాల్ పిట్టి సుమారు 400లు విలువగల గ్రొత్తబట్ట కేంద్రమునకు దానముచేసినదనియు చెప్పి కేంద్రపు ఇతర అవసరముల వివరించిరి. శ్రీమహ్మద్ సుల్తాన్ సంఘమేమ కేంద్రం యొక్క పని దినదినాభివృద్ధి గాంచుచున్నదో తెలిపిరి. విదప అధ్యక్షులగు శ్రీ వి. వి. జి. రాజు బహుమానముల పంచిపెట్టిరి. ప్రీప్రైమరి తరగతి లోనిని నలుగురు బాలబాలికలును, కుట్టుతరగతిలోని స్త్రీలును రాత్రి పాఠశాలలో విద్యనభ్యసించుచు మురికిపేటపారిశుద్ధ్యమును కాపాడుటకు యువటలును, చక్కగ నుంచుకొనిన ఉత్తమ గృహములకు 12 న్ను ఈ బహుమానములు పొందిరి. బహుమానములన్నియు తగినబట్టలై యుండెను మిగిలిన రాత్రిబడియువకులు24గురకు సువ్వాళ్లను 156 ఇండ్లకు అద్దములు దువ్వెనలున్ను కూడ బహూకరించబడెను. మరిముఖ్యముగ మొదటి మూడు ఉత్తమ గృహములకును రూ. 250 వంతున బహుమానములు ప్రకటింపబడెను. శ్రీదొంతిగోపాల్ రెడ్డి, శ్రీ యం. ఆనందము, శ్రీ యస్. రఘోత్తమరెడ్డి ఈ విరాళ దాతలయి యుండిరి.

శ్రీ పి. వి. జి. రాజుగారు తమ ఉపన్యాసములో సంఘమేమ కేంద్రకార్యకలాపములు ప్రశంసించుచు మురికిపేట అభివృద్ధికి అవసరమయిన మందులు ప్రభుత్వమునుండి శీఘ్రముగ లభించునట్లు చేయగలమని తెలియచెప్పిరి.

రాంకోట్ మహిళా సేవా సమాజంవద్ద ముఖ్యమంత్రిసతీమణి శ్రీమతి కృష్ణవేణి పతాకం ఎగురవేశారు. పిల్లలలో క్రమశిక్షణను పురికొల్పాలని ఆమె ఉద్బోధించారు. సమాజం నిర్వహిస్తున్న నర్సరీ తరగతిలోని పేద పిల్లలకు మిఠాయిలు, వస్త్రాలు బహూకరింపబడ్డాయి. 200 మందికి అన్నదానం జరిగింది.

వైశ్యహాస్టల్‌లో శ్రీ సి. శ్రీనివాసులు పతాకోత్సవం జరిపారు. శ్రీ కొత్తూరుసీతయ్యగుప్త (ఎం. ఎల్. ఏ) ప్రసంగించారు. ఫర్హత్‌నగర్ సుబర్బన్ భారతీయ హాట్స్ యూనియన్ వద్ద ప్రొ॥ అలంఖుండ్‌మరి పతాకం ఎగురవేశారు- రాజస్థాన్ హిందీ హైస్కూలువారు జరిపిన ఉత్సవములో హిందీ స్పెషలాఫీసర్ డా॥ ఐ. పాండురంగారావు పతాకం ఎగురవేశారు. చంద్రనగర్‌లో జగదీశ్ రాత్రి పాఠశాల వారి ఉత్సవాలను కౌన్సిలర్ శ్రీ ఎస్. ఎం. జీలానీ ప్రారంభించారు.

ఉస్మాన్‌గంజ్ మార్కెటింగు కమిటీఉత్సవములో శ్రీ సీతయ్యగుప్త జండా ఆవిష్కరించారు. విందు జరుపబడిందికూడా.

జవహర్‌నగర్ యువజన సంఘం ఆధ్వర్యాన శ్రీ వి. రామమోహనరావు అధ్యక్షతన జరుపబడిన ఉత్సవంలో స్పీకర్ శ్రీ ఎ. కాశేశ్వరరావు క్రీడల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు పంచారు. శ్రీకాశేశ్వరరావు భారతదేశంలో అనుసరించబడుతున్న ప్రజాస్వామ్య ప్రాధాన్యాన్ని వివరించి ప్రతిపార్టీకి స్వాతంత్ర్యం ఉందనీ వారు ప్రజలకు తమ దృక్పథాల్ని వివరించవచ్చుననీ కాని తుది నిర్ణేతలు ప్రజలేననీ అన్నారు. క్రేడ్ యూనియన్ నాయకుడు శ్రీ ఎస్. సత్యనారాయణరెడ్డి కూడా ప్రసంగిస్తూ ప్రతిదేశపు విదేశాలకు మనధనం 130 కోట్లవరకూ పోతున్నదన్నారు. కౌన్సిలరు శ్రీ నరసింహాచారి. శ్రీ అమలోక్‌రాం, శ్రీ విశ్వనాథం ప్రసంగించారు.

చార్మినార్ వద్దగల న్యూకాస్మాపాలిటన్ క్లబ్‌లో జాతీయపతాకాన్ని ఉపముఖ్యమంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డి ఎగురవేశారు. శ్రీ వాసుదేవనాయక్ (ఎం. ఎల్. ఎ) అధ్యక్షత వహించిన సమావేశంలో క్రీడాకారులకు బహుమతు లివ్వబడ్డాయి ఇంటెలిజెన్స్‌పోటీలో కుమారి పారాదేవి, ఫ్రాగ్‌రేస్‌లో ఖాజా మొయినొద్దీన్‌కు బహుమతులువచ్చాయి. శ్రీ నాయక్ క్లబ్ చీఫ్ పాట్రన్‌గా ఎన్నికయ్యారు.

భూలోకపూర్‌లోని ఆంధ్రప్రదేశ్ టానరీస్ వర్కర్ల యూనియన్ వద్ద మాజీమంత్రి శ్రీ కె. వి. నరసింగరావు పతాకాన్ని ఎగురవేశారు. ఐ. ఎన్. టి. యు. సి. రాష్ట్ర శాఖాధ్యక్షుడు శ్రీ జి. సంజీవరెడ్డి, యూనియన్ కార్యదర్శిశ్రీ ఎల్లయ్య ప్రసంగించారు.

సికింద్రాబాద్‌లోని ఆదెయ్య స్మారక ఉన్నతపాఠశాలలోమువ్వన్నె పతాకాన్ని శ్రీ కె.ఆర్. వీరాస్వామి ఎగురవేశారు. సాంఘిక సంక్షేమశాఖ అసిస్టెంటు డైరెక్టర్ శ్రీ పి గజరాజ్ పరిస్తుత పరిధానో పాధ్యాయుడు శ్రీ వి వి. సుబ్బారావు ప్రసంగించారు. మాజీ సికింద్రాబాద్ మేయర్ శ్రీ ఎ. నారాయణస్వామి సంగీతం పోటీలలో గెలిచిన వారికి బహుమతులు పంచారు. పిల్లలకు పాలు, మిఠాయి పంచబడింది

బర్కత్‌పురాలోని ఆంధ్ర మహిళా సభలో స్వాతంత్ర్యోత్సవాలందు పాల్గొని శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ (ఎం. ఎల్. ఏ) పతాకము ఎగురవేసి సభాధ్యక్షత వహించారు. శ్రీమతి రుక్మిణమ్మ, శ్రీమతి వాణి రమణారావు (ఎం. ఎల్. ఏ. లు), శ్రీమతులు శ్యామలాదేవి, జయప్రదాదేవి భీమశంకరం సతికూడా మాట్లాడారు సూత్రయజ్ఞం జరుపబడింది. ఆంధ్రీ మహిళా సభ కార్యదర్శిని శ్రీమతి సుగుణామణి ధన్యవాదాలర్పించారు.

మల్లేపల్లిలోని అఖిల భారత మహిళామహాసభ పయోజన విద్యా సాంఘిక సంక్షేమ కేంద్రంలోను బాలికల ప్రాథమిక పాఠశాలలోను రాష్ట్ర మంత్రిణి శ్రీమతి మాసూమా బేగం పతాకాన్ని ఎగురవేశారు. తరువాత ఆమె "నేను నీకోసాయం, నీవునాకోసాయం" "సేవింగ్స్ గ్రూప్స్", "లైబ్రరీ"అను మూడు పథకాలకు కూడా ప్రారంభోత్సవం జరిపారు. ఆమెపిల్లలకు మిఠాయి పంచారు.

ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ సభవారు స్వాతంత్ర్య దినోత్సవము జరిపి సభాధ్యక్షులు శ్రీ యం. జానకిరామ్ జండావందనము గావించిరి తర్వాత జనరల్ సెక్రెటరీ శ్రీ పి రామయ్య ధన్యవాదములతో టీపార్టీతో సభ ముగిసెను.

భారత్ నర్సింగ్ హోమ్ అండ్ క్లినిక్‌నందు పతాకము ఎగురవేయబడినది. బాలురకి సందర్భమునందు మిఠాయి పంచబడింది హాజరైనవారిలో ముఖ్యులు శ్రీ సి. శ్యామరావుగారు మున్సిఫ్ మేజస్ట్రేట్, శ్రీ వి. యం. భాస్కరరావు తహసీల్దారు గారు బి. డి. ఒ; సి ఐ; యస్. ఐ మొదలైన ప్రభుత్వోద్యోగులు కలరు.

అర్యవాటిక (వినోబా నగర్) పాఠశాలావరణలో బాలబాలికలు ప్రభాత్‌ఫేరి, జండావందనము ఆటలోపోటీలు జరిపిరి. బహుమాన ప్రదానం అల్పాహార విందు జరిగినది.

బేగంపేట కన్యాగురుకుల్ ఆశ్రమములో శ్రీ మతి కుముదినీదేవి (కౌన్సిలర్) జాతీయ పతాకము ఎగురవేసినారు. సభయందు ఆశ్రమ ఆచార్యణీ శ్రీమతి సుశీలాదేవి కపాడియా స్వాతంత్ర్య దినమునుగూర్చి ప్రసంగించిరి. తర్వాత సలువురు పురప్రముఖులు అధ్యాపకులు మరియు ఆశ్రమ బ్రహ్మచారిణులు మాట్లాడిరి. తర్వాత విద్యార్థినులచే "సోల్జరు"అను ఏకాంకిక ఆంగ్లమునందు నటించబడెను. విద్యార్థినులకు మిఠాయిలు పంచిపెట్టిరి.

సికింద్రాబాద్ మహాత్మాగాంధి రోడు కాపునంఘ భవనములో జాతీయ పతాకము శ్రీయుత రామగిరి వరదరాజులు ఎగురవేసిరి. పిల్లలకు మిఠాయిపంచి పెట్టబడెను.

ఇసామియా బజార్ మాధ్యమిక పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు సమావేశమై పతాక వందనము జరిపిరి. విద్యార్థులకు మిఠాయి పంచబడినది.

శ్రీరాంనగర్, నల్లకుంట అరుంధతి ప్రాథమిక పాఠశాలయందు శ్రీ జి. దానయ్యగారి అధ్యక్షతను నల్లకుంట, చిక్కడపల్లి పురపాలకనూతన సభ్యులైన శ్రీ యస్. యాదగిరి జాతీయ పతాకము నెగురవేసిరి. పిల్లలచే కొన్ని నృత్యములు జరుపబడినవి. మిఠాయిలు పంచిపెట్టబడినవి.

ఆంధ్రి ఎలిమెంటరీ స్కూలు చిక్కడపల్లి పాఠశాల ప్రెసిడెంటు శ్రీమతి వై. సీతాకుమారి (ఎం.ఎల్ ఏ.) కార్యదర్శి శ్రీ జి. దానయ్యల సమక్షాన శ్రీ యి. యస్. రాజారాం జాతీయ పతాకము నెగురవేసిరి. పిల్లలచే జానపద నృత్యాలు జరుపబడెను. శ్రీ జి. దానయ్య మిఠాయిలు పంచిపెట్టిరి

కాచిగూడ యందలి నెహ్రూనగర్‌నందు పతాకోత్సవము శ్రీ జి. దానయ్యచే జరుపబడెను. సెంటెన్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి శ్రీ పాబుద్దిన్ ప్రసంగించిరి. ఆటలు, పందెములు జరిగి గెలుపొందిన వారికి బహుమతులొసగబడెను. ఏకాంకనాటికలు, నృత్యములు జరుపబడినవి.

దేవనగర (బాలుషాఫా)లో బస్తీ దళితజాతి సంఘంవారు స్వాతంత్ర్య దినోత్సవం జరిపారు. శ్రీమతి అనేసి ఫాతిమా జాతీయ పతాకారోహణం చేశారు. బస్తీ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ దానయ్య, సారా ఆడవయ్య గారలు స్వాతంత్ర్య దిన ప్రాశస్త్యాన్ని గూర్చి ప్రసంగించారు. దళితజాతి సంఘ అధ్యక్షులు ఆన్వోనిలకు అల్పాహార విందు చేశారు.

జాంబాగ్ హరిజన యువకమండలి వారు స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకున్నారు. శ్రీమతి అనేసి ఫాతిమా జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. శ్రీమతి చంద్రి వెంకమ్మ శ్రీ మతి ఫాతిమాను పుష్పమాలాలంకృతులను చేసింది. శ్రీ సారా ఆడవయ్య ప్రసంగించారు. పై యువకమండలి వారు అతిథులకు అల్పాహారవిందు చేశారు.

హిందీనగర్ (గోషామహాల్)లో హిందీనగర్ బస్తీపౌర సంఘంవారు స్వాతంత్ర్య దినోత్సవం జరిపారు. మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ బద్దురాం గుప్త జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. సాయంత్రం యూనిట్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మాతా ప్రసాద్ అధ్యక్షతన బాల బాలికలకు పోటీలుజరిపి వాళ్ళకు బహుమతులు, తువాళ్ళు బహుమతి చేశారు. ఈ సందర్భంలో హిందీనగర పౌరసంఘ కార్యదర్శి శ్రీ సారా ఆడవయ్య ప్రసంగించారు. ఇంటింటికి మిఠాయి పొట్లాలు పంచడం జరిగింది.

రికాబుగంజ్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో "స్వాతంత్ర్యదినోత్సవము" జరుపబడెను ఉదయము ప్రభాత్‌ఫేరి జరిగెను. పతాకోత్సవము అమీర్ అలీఖాద్రి ప్రధానోపాధ్యాయులచే జరుపబడెను.

స్వామి వివేకానంద ఎడ్యుకేషనల్ సొసైటీ ఉన్నత పాఠశాలలో డాక్టరు చెన్నారెడ్డి పతాకావిష్కరణమును జరిపిరి. ఆచార్య శ్రీ ఖండవల్లి లక్ష్మీరంజనం (పాఠశాల సెక్రెటరీ) స్వాగతోపన్యాసమిచ్చిరి. ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎ. సూర్యనారాయణ విద్యార్థుల కర్తవ్యమునుగూర్చి ప్రబోధించిరి. పాఠశాల తెలుగు పండితులు శ్రీ తంగిరాల ఆంజనేయశాస్త్రి "పతాకాస్తవ పంచరత్నములను" పఠించిరి. పాఠశాల బాలబాలికలకు మిఠాయిలు పంచి పెట్టబడినవి రాత్రి పాఠశాలాధ్యాపక, బాలబాలికా బృందముచే భరతనాట్యము నాటికలు, లలిత సంగీతము, విచిత్ర వేషధారణ, మున్నగునవి జరుపబడినవి. శ్రీ కె. వెంకటేశ్వర్లు "పకపాత్రాభినయ" మొనర్చిరి.

విద్యానగర్‌లోని నక్షత్ర పత్రికం (సెవెన్ స్టార్స్ సేండికేట్) అధ్వర్యాన స్వాతంత్ర్య దినోత్సవములు జరుపబడినవి. 14 వ తేదీన జరిగిన వివిధ ఆటల పోటీలలో సుమారు 80 మంది యువకులు పాల్గొన్నారు. శ్రీ కాజా మహమ్మద్, రామసుబ్రహ్మణ్యం, లక్ష్మీనారాయణలు ఎక్కువ బహుమతులను పొందిరి. ఆరోజు సాయంత్రం ప్రభుత్వ వ్యవసాయశాఖవారు చలన చిత్రమును ప్రదర్శించిరి. మర్నాడు స్వాతంత్ర్యదినం శ్రీ మాదెళ్ళ వీరభద్రరావు జండావందనము గావించిరి. శ్రీ గోపరాజు రామచంద్రరావుగారు ప్రసంగించిరి. శ్రీయుతులు అయ్యదేవర పురుషోత్తమరావు, సత్యనారాయణరాజు, కామేశ్వరరావు పెమ్మరాజు రామసుబ్బారావు ప్రసంగించిరి. మధ్యాహ్నం పదిగంటలనుండి ఫ్రెష్టివల్ క్రికెట్‌మాచ్ జరిగినది. ఆరోజు సాయంకాలం విద్యానగర గ్రంథాలయము వద్ద జరిగిన బహిరంగ సభలో శ్రీ దివాకర్ల వేంకటావధాని బహుమతులను పంచిరి.

అఫ్‌జల్‌గంజ్ మండల్ కాంగ్రెస్ కమిటీ పతాన గల్‌బల్‌గూడ బస్తీ, సి. వార్డులో శ్రీ సీతయ్య గుప్త (ఎం.ఎల్.ఏ.) జండావందనం చేసినారు. శ్రీ వి. మహేంద్ర శాస్త్రి (కార్యదర్శి అఫ్‌జల్‌గంజ్ మండల్ కాంగ్రెస్ కమిటీ) ఉపన్యసించినారు. శ్రీ వి. బాల్‌రాజ్ గుప్త పిల్లలకు మిఠాయిలు పంచినతదుపరి కార్యక్రమము సమాప్తి అయినది. గల్‌బల్‌గూడ భంగీబస్తీలో శ్రీ వి. మహేంద్ర శాస్త్రి జండా ప్రతిష్ఠాపన చేసినారు శ్రీ టి. ఇస్తారి పిల్లలకు మిఠాయి పంచినారు. విఠల్‌నగర్‌లో శ్రీ జి. గండయ్య (మున్సిపల్ కౌన్సిలర్) జండా వందనము చేసినారు. శ్రీ వి. మహేంద్రశాస్త్రి ఉపన్యసించినారు. శ్రీ పాండు పిల్లలకు మిఠాయి పంచిరి. ఉస్మానుషాహి హరిజనబస్తీలో శ్రీ జి. గండయ్యగారు జండావందనం చేసినారు. శ్రీ గంగారాం శ్రీ వి. మహేంద్ర శాస్త్రి ఉపన్యాసాలు ఇచ్చారు.

హైద్రాబాద్ గుమాస్తా సంఘ కార్యాలయముపై జండావందనము శ్రీ వి. మహేంద్ర శాస్త్రి (అధ్యక్షులు హైద్రాబాద్ గుమాస్తాసంఘం) చేసినారు.

సిటీ గంగపుత్ర అవ్వోన సంఘము తరఫున క్రిష్ణా కంపని జాంబాగ్‌నందు జండావందనము జరుపబడెను. పతాకము శ్రీ ఎం.ఎల్. దేవరాజ్ (అధ్యక్షులు సిటీ గంగపుత్ర సంఘము) చే ఎగురవేయబడెను. ఈ కార్యక్రమమునకు శ్రీ సందిరి బాలయ్య అధ్యక్షత వహించిరి.

శ్రీమతి సదాలక్ష్మిబాయి (డిప్టి స్పీకర్ అధ్యక్షతన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల సుల్తాన్‌షాహీలో జండావందనము జరుపబడినది. శ్రీమతి సదాలక్ష్మిబాయి చిన్నచిన్న ఉదాహరణలతో బాలురకు 15ఆగస్టు, 26 జనవరి భేదములు వివరించి చెప్పినారు. శ్రీ కె నర్సింగరావు (ప్రధానోపాధ్యాయులు) దీపావళి పండుగతో పోల్చి నేటి దిన ప్రభావము ఉపన్యసించినారు.

సీతాఫలమండి గ్రంథాలయము, నవ్యాంధ్ర కళా కేంద్రము యొక్క సంయుక్తాధ్వర్యమున గ్రంథాలయముపద్ద స్వాతంత్ర్య దినోత్సవము జరుపబడెను. గ్రంథాలయ, కళా కేంద్ర కార్యదర్శి శ్రీ ఎం.వి.ఎన్. చలపతిరావు అతిథులకు స్వాగతము చెప్పిరి. న

దివాన్ దేవిడీవద్ద

## వేలం అమ్మకము

1960 ఆగస్టు 21 వ తేదీ ఆదివారం ఉ॥ 10-00 గంటలకు.

దేవిడీలనుండి తీసివేయబడిన రంగూన్ టేక్‌వుడ్ దూలములు. రాళ్ళ టర్లు, తలుపులు, కిటికీలు ఐరన్ బీమ్స్, గర్డర్లు, బంకపీట్లు, మంగుళూరు పెంకులు, అనేక రకముల నిర్మాణపు వస్తువులు. హైద్రాబాద్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ యొక్క లేల్యాండ్ మరియు జీపు విడిభాగాలు. 700 పోలెండ్ సైకిల్ సీట్లు, సీట్ల తయారీకి చర్మపు పీట్లు అదనముగా ఫర్నిచర్, క్రాకరీ, డ్యూరీలు, సైకిళ్ళు, ఉపయోగించబడిన ఫర్నిచర్ మరియు అనేక రకముల ఉపయోగకరమైన వస్తువులు.

రేపుతనిఖీ.

జె. మూసా అండ్ సన్స్
ఆక్షనీర్స్,
దివాన్‌దేవిడి, ఫోన్ నెం. 5111,

నేడే చూడండి!

రీగల్

హైద్రాబాదు:

జీవన్ ఫిలిమ్స్ వారి

## పతివ్రత

(తెలుగు)

తా॥ సావిత్రి, రాజసులోచన, జి. వరలక్ష్మి, ఎస్. వి. రంగారావు, రేమిని గణేశన్.

ఆటలు: 2-30, 6-0, 9-30 గం॥
హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్
—జాగృతి పిక్చర్స్ రిలీజ్.
(Nima)

మెసర్స్ కల్లు సూర్యనారాయణ
మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్
ఓస్మాన్‌గంజ్-హైద్రాబాదు
ఫోన్ నెం 4412

హైద్రాబాద్, ఆగస్టు 18
(పుట్టల్లో కట్టలు 100 కేజీలు)

| | |
|---|---|
| నాగపూరాలు | 63-0-0 71-0-0 |
| గద్కులు | 60-0-0 62-0-0 |
| పాలకుర్కులు | 65-0-0 67-8-0 |
| 24 నంబర్లు | 74-0-0 76-8-0 |
| బంగారుతీగెలు | 72-0-0 76-0-0 |
| గుజ్జులు | 68-0-0 71-0-0 |
| గొట్టెలియ్యం | 58-0-0 61-0-0 |
| కుసుమలియ్యం | 66-0-0 67-8-0 |
| దోడ్డు కుసుమ్యం | 61-8-0 64-0-0 |
| నెంబరు గోధుమ | 64-0-0 66-0-0 |
| సాంబర్లు పాం॥ | |
| కొత్త సాంబర్లు | 74-0-0 81-0-0 |
| మాకలు | 42-0-0 50-0-0 |
| వరంగల్ సాం. పాం॥ | |
| బన్సీగోధుమలు | 72-0-0 77-0-0 |
| కుసుమలు | 64-0-0 66-0-0 |
| కందులు పెద్దవి కొ॥ | 52-0-0 55-0-0 |
| కందులు చిన్నవి కొ॥ | 46-0-0 50-0-0 |
| మినుములు | 52-0-0 55-0-0 |
| నెనగలు | 49-0-0 50-0-0 |
| బెల్లం | 56-0-0 67-0-0 |
| పిట్టుకు కొ॥ | 51-0-0 51-0-0 |
| తెల్లతొన్నలు | 49-8-0 51-0-0 |
| పచ్చతొన్నలు | 44-0-0 46-0-0 |
| మిరపకాయలు | 210-0-0 250-0-0 |
| పసుపు | 112-0-0 130-0-0 |
| ఉల్లిగడ్డ కొ॥ | 11-8-0 13-12-0 |
| చింతపండు కొ॥ | 80-0-0 115-0-0 |
| నల్లవులువులు | 40-0-0 41-0-0 |
| తెల్లనువ్వులు | 150-0-0 181-0-0 |
| సద్దలు | |
| పెద్ద కందిపప్పు | 75-0-0 78-0-0 |
| చిన్న కందిపప్పు | 63-0-0 68-0-0 |
| శెనగపప్పు | 55-0-0 60-0-0 |
| పెసరపప్పు | 72-0-0 74-0-0 |
| మిసుపపప్పు | 75-0-0 77-0-0 |
| అముదాలు | 70-0-0 72-0-0 |
| లంకపిండి | 49-0-0 50-0-0 |
| ఇలాతికాయ చి॥ | 83-0-0 83-4-0 |
| యెర్రనువ్వులు | 145-0-0 155-0-0 |
| గలీబ్బర్లు (12 శేర్ల మణుగు) | |
| అల్లం | 11-0-0 12-8-0 |
| దొప్పగడ్డ | 4-0-0 6-0-0 |
| వెల్లుల్లి | 21-14-0 22-0-0 |
| ఆలుగడ్డ | 4-8-0 5-0-0 |
| (16 శేర్ల మణుగు) | |
| ధనియాలు | 18-8-0 18-8-0 |

ఈప్రకారము యీరోజు అయిన ధరలు వ్రాయించాము. గిట్టినసరుకులు పంపవచ్చును. తెప్పించుకోవచ్చును.

## వెండి బంగారు ధరలు

సముద్రాల రాఘవులు గారి
చంద్రయ్య దుకాణం
సిద్దంబర్ బజార్, ఫోన్ నెం. 4890

హైద్రాబాద్, ఆగస్టు 18

| | |
|---|---|
| బంగారం | 132-4-0 |
| అశోక్ చిఫ్ | 132-8-0 |
| సవరన్ | 87-0-0 |
| వెండి 100 తు॥ | 223-8-0 |
| చిల్లర తు॥ 1 కి | 2-4-0 |

## హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)
శనివారం, ఆగస్టు 20

ఉ॥ 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ 6-40 భక్తిరంజని, 7-00 తె-వా 7-15 విజయవాడ వలె, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా 8-30 బాలానందం- చిన్నపిల్లల కార్యక్రమము, రారండోయ్, కోతి-డోలు కాత్యకథ, చిట్టి తల్లి నాటిక, మీ పక పకలు, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము గొల్లసుద్దులు: పి. లక్ష్మీకాంత మోహన్, బృందం, వారం-వారం, సినిగీతి, 1-00 వనితావాణి (విజయవాడ నుండి రిలే), 1-30 సుశీల: లలిత్ సంగీత్, 1-50 తె-వా, 2-00 క్లారినెట్ నిలయ విద్వాంసుడు, 2-10 ఉ-వా, 2-20 బొమ్మరిల్లు (విజయవాడనుండి రిలే), 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 "నగరవాణి" శ్రీకారం, గల్పిక కె. చిరంజీవి, పోలీసు కంట్రోలు ఎలా పని చేస్తుంది? ప్రసంగము, లలిత సంగీతం, 7-00 తె-వా, 7-15 విశ్వామిత్రప్రసంగము (హిందీ) వి. రామమూర్తి "రేణు" తెలుగు మాతృక: కె. వ్యాసమూర్తి, 7-30 విజయవాడ వలె, 7-40 శాయిక్కి జపాన్ సే స్వీయకవిత (ఉర్దూ) 7-50 శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8-00 ఎం. వైద్యనాథన్ ఆంగ్ల ప్రసంగము, 8-10 విశాఖ సంగీతం, 8-15 శాస్త్రీయసంగీత్, 8-30 ఢిల్లీనుండి రిలే, 8-40 విశాఖ సంగీతం, 8-45 నేటి పత్రికాసంగమము, 8-55 విశాఖ సంగీతం, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము నారాయణ రావ్ వ్యాస్, వి.ఆర్. అధవాలే (ఢిల్లీ నుండి రిలే), 11-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి

హైదరాబాదు-బి

49.18 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె, 9-00 ప్రసారసమాప్తి.

30.86 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైద్రాబాద్ ఎ వలె, 2-10 వయొలిన్: నిలయవిద్వాంసుడు, 2-20 హైద్రాబాదు ఎ వలె, 3-00 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము. రాములమ్మకథ ఒగ్గు కథ. మార్కెట్ సమీక్ష, ప్రకటనలు, ధరలు, వాతావరణము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము విశేషా లేమిటి? చేయంగల విన్నపాలు, 7-30 హైద్రాబాద్ ఎ వలె, 7-40 లలిత్ సంగీత్, 7-50 హైద్రాబాద్ ఎ వలె. 9-15 అర్ధంలేనిమాట నాటిక రచన: సి.వి. రామచంద్రమూర్తి, 9-30 హైదరాబాద్ ఎ వలె, 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

## విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుభోదయం, ప్రసార విశేషాలు, దేశభక్తి గేయము, 6-40 సుప్రభాతం, 7-00 తె-వా, 7-15 కొమండూరి కృష్ణమాచారి: వయొలిన్, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా 8-30 ప్రసారసమాప్తి

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము ప్రైదరాబాదు నుండి రిలే, 1-00 "వనితావాణి" పట్నపి వెంకట పార్వతీశ కవుల గేయం. మీకు తెలియదని కాదు-కాని: త్వరపడి చేయకు స్నేహం. చేసిన స్నేహం చెడనీయకు ప్రసంగము ఎస్.పుతలీబాయ్, సుభాషితాలు, బాలవిహార్, మంగళం, 1-30 బి ఎస్. రాజ అయ్యంగార్, 1-50 తె-వా, 2-00 పిల్లలకు సంగీత శిక్షణ, 2-20 బొమ్మరిల్లు పిల్లల కార్యక్రమము, రారండి రారండి, తలారి రామన్న నాటిక "ఆంధ్రబాలవికాసం" బాలబృందం, మనపాట, సెలవు, 3-10 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 హిందీ సాహిత్య పరిచయము; రస రత్నావళి ప్రసంగము, 7-40 ఫిల్మ్ సంగీతం, 8-00 కొమాండూరి కృష్ణమాచారి: వయొలిన్, 8-30 ఢిల్లీ నుండి రిలే, 8-40 లలితసంగీతం, 9-00 ఆం-వా, 9-15 అర్ధంలేనిమాట నాటిక (హైద్రాబాద్ నుండి రిలే), 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము నారాయణ రావ్ వ్యాస్, వి.ఆర్. అధవాలే (ఢిల్లీ నుండి రిలే), 11-00 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

భక్తిరంజని: శ్రీవేంకటేశ సుప్రభాతమ్, 7-00 తె-వా, 7-15 కొమండూరి కృష్ణమాచారి: వయొలిన్, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా 8-30 ప్రసారసమాప్తి

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము ప్రైదరాబాదు నుండి రిలే, 1-00 "వనితావాణి" పట్నపి వెంకట పార్వతీశ కవుల గేయం. మీకు తెలియదని కాదు-కాని: త్వరపడి చేయకు స్నేహం. చేసిన స్నేహం చెడనీయకు ప్రసంగము ఎస్.పుతలీబాయ్, సుభాషితాలు, బాలవిహార్, మంగళం, 1-30 బి ఎస్. రాజ అయ్యంగార్, 1-50 తె-వా, 2-00 పిల్లలకు సంగీత శిక్షణ, 2-20 బొమ్మరిల్లు పిల్లల కార్యక్రమము, రారండి రారండి, తలారి రామన్న నాటిక "ఆంధ్రబాలవికాసం" బాలబృందం, మనపాట, సెలవు, 3-10 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 హిందీ సాహిత్య పరిచయము; రస రత్నావళి ప్రసంగము, 7-40 ఫిల్మ్ సంగీతం, 8-00 కొమాండూరి కృష్ణమాచారి: వయొలిన్, 8-30 ఢిల్లీ నుండి రిలే, 8-40 లలితసంగీతం, 9-00 ఆం-వా, 9-15 అర్ధంలేనిమాట నాటిక (హైద్రాబాద్ నుండి రిలే), 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము నారాయణ రావ్ వ్యాస్, వి.ఆర్. అధవాలే (ఢిల్లీ నుండి రిలే), 11-00 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

# దేశంలో ట్రాక్టర్ల స్వయం సమృద్ధి

## త్వరలో సాధించబడునని లోకసభలో పరిశ్రమల మంత్రి శ్రీ మనూభాయి షా వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 18

జపాన్ సంస్థ సహకారంతో దుర్గాపూరులో రసాయనిక ఎరువుల ఫ్యాక్టరీని నెలకొల్పాలనే పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ సూచనను భారతప్రభుత్వం ఆమోదించినట్లు వాణిజ్య పరిశ్రమల శాఖ ఉపమంత్రి శ్రీ నితీశ్‌చంద్ర నేడు లోకసభలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ చెప్పారు.

ఈవిషయమై జపాన్ ప్రతినిధులతో చర్చలు ప్రారంభమవుతాయన్నారు

ఆ ఫ్యాక్టరీకి రు 20 కోట్లు ఖర్చవుతుంది. పశ్చిమబెంగాల్ అవసరాలకు కావలసిన ఎరువుల్ని ఉత్పత్తి చేస్తుంది.

మొత్తం ట్రాక్టర్ల ఉత్పత్తి పథకాలన్నీ పూర్తయితే దేశంలో అవసరమయిన వాటికంటె ఎక్కువ ట్రాక్టర్లను ఉత్పత్తి చేయగలమని శ్రీ పా అన్నారు. తృతీయ ప్రణాళికా కాలములో ఏటా 10 వేల ట్రాక్టర్లు అవసరము కాగలవని అన్నారు. లైసెన్సు యివ్వబడిన సంస్థలు 12 వేలు ఉత్పత్తి చేస్తాయి. ట్రాక్టర్ల విడిభాగాల ఉత్పత్తిపట్ల కూడా శ్రద్ధవహించబడుతున్నదన్నారు.

## మహబూబ్‌నగరంలో అగ్ని నిర్వాపకదళం

### హోంమంత్రి శ్రీ మందులచే ప్రారంభోత్సవం

హైద్రాబాద్, ఆగస్టు 18

హోంమంత్రి శ్రీ మందుల నరసింగరావుచే మహబూబ్‌నగరం తక్కువ ఆదాయం వారి గృహవసతి కాలనీవద్ద మరో అగ్ని నిర్వాపక దళ కేంద్రం ప్రారంభించబడింది. తెలుగాణ ప్రాంతీయ సంఘాధ్యక్షుడు శ్రీ కె. అచ్యుతారెడ్డి, ఎం.ఎల్.ఏ. సభకు అధ్యక్షత వహించారు. కలక్టర్ శ్రీ శంకర గురుస్వామి, శ్రీ పల్లెర్ల హనుమంతరావు, ఎం.పి. ప్రభృతులు హాజరైనారు.

హోంమంత్రి తనప్రసంగంలో యీ జిల్లానుండే తాను శాసనసభకు ఎన్నుకోబడినానన్నారు. ఈ ప్రాంతంలో అగ్ని ప్రమాదాలు ఆంధ్రలో అంత ఎక్కువగా లేకున్నా యిక్కడ అగ్ని నిర్వాపకదళం నెలకొల్ప బడిందన్నారు.

ఈ అగ్నినిర్వాపక దళ కేంద్రం తెలంగాణలోని పెద్ద కేంద్రాలలో ఒకటని ఆయనన్నారు. ఉద్యోగులకు క్వార్టర్లు యివ్వబడుతాయి.

## గొడ్డలితో చిరుతపులి వధ

నాగపూర్, ఆగస్టు 18

సోమవారంనాడు మురుద్ అను గ్రామ శివార్లలో గొర్రెల్ని మేపుకొంటున్న యిద్దరు బాలురు ఒక గొర్రెపైకి చిరుతపులి దూకడం గమనించి చేతనున్ని గొడ్డలితో ఆరడుగుల పొడవుగల ఆ చిరుతపులిని చంపారు. ఒకడు గొర్రెను కాపాడడానికి పులి నోటికి లాగిత్రోశాడు. అతని వెంట ఉన్న కుక్కలు పులిమీదపడి దాని కాళ్ళు కరిచాయి. ఇదిచూసి రెండోవాడు గొడ్డలితో పులిపైపడి దాన్ని చంపాడు.

## 15 ఆగస్టువేడుకలు

(2 వ పేజి పరువాయి)

ఎస్. మణి పతాకవందనం గావించారు. పోలీసుల అభివందనాన్ని స్వీకరించారు. తత్సందర్భంలో ఆయన ప్రసంగిస్తూ భారతదేశ భవిష్యత్తునిర్మాణ కార్యక్రమంలో అధికార, అనధికారులు ఆయా స్థాయిలలో నిజాయితీ అయిన సేవకులుగా పనిచేసి దేశచరిత్రలో నూతనాధ్యాయాన్ని నెలకొల్పాలనీ ఈ ఆశయసిద్ధికై ప్రతివారు తమ జీవితాలను అంకితంచేసికోవాలనీ అన్నారు అనంతరం ఆయా పనులద్వారా సేవచేసిన ఈ క్రింది వారికి బహుమతులు ఇచ్చారు తంగెడ సీటిప్రమాదంలో ముగ్గురు పిల్లలను కాపాడిన శ్రీమతి మట్టమ్మకు బంగారు పతకాన్ని ఇచ్చారు. శ్రీయుతులు కారుమంచి వెంకట సుబ్బయ్య చౌదరి, పంచాయతి బ్లాకు సమితి అధ్యక్షులు, ఎం. వెంకటప్పయ్య, పి. వెంకటనరసింహం, ఎ. పానకాలరెడ్డి గారలకు గూడా బహుమతులివ్వబడినవి. శ్రీ మేడూరి నాగేశ్వరరావు, ఎం.ఎల్.ఏ. జిల్లాపరిషత్తు అధ్యక్షులు, శ్రీమతి కొండా పార్వతీదేవి స్వాతంత్ర్య దినప్రాశస్త్యాన్నిగూర్చి భవిష్యదభ్యుదయసాధనకై ఎవరికివారువహించవలసిన కర్తవ్యముగూర్చి ఉపన్యసించారు.

గుంటూరు జిల్లా మార్కెటు కమిటివారు స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరిపారు. గ్యాంగ్ కూలీలలో పెద్దవాడైన శ్రీ దేవరశెట్టి లింగయ్య పతాకోత్సవం జరిపారు. కమిటి ఉపాధ్యక్షులు శ్రీ జి వి. పున్నయ్య శాస్త్రి ఉపన్యసించారు.

గుంటూరు పట్టణ 6 వ మండల కాంగ్రెసు సంఘంవారు తమ సంఘ కార్యాలయంలో పట్టణ కాంగ్రెసు అధ్యక్షులైన శ్రీ కొత్త వెంకటేశ్వర్లుచే పతాక వెగురవేయించారు. హాజీ సులేమాన్ ఖాన్ సాహెబ్ ఉపన్యసించారు, మండల కాంగ్రెసు సంఘం అధ్యక్షులు శ్రీ త్రిపురమల్లు వెంకట రమణయ్య వందన సమర్పణ గావించారు.

బాపూజీ సేవాసంఘం, పట్టణ కాంగ్రెసు సంఘం వారలు బాపూజీ సేవాసదనం కార్యాలయ ఆవరణలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరిపారు. శ్రీ కొమ్మూరి రామయ్య పతాక వందనం గావించారు. శ్రీ వంకాయల వెంకటరత్నం బాపూజీ మాధ్యమిక పాఠశాల పిల్లలకు మిఠాయి పంచిపెట్టారు శ్రీ గుజ్జెవీర రాఘవయ్య, హాజీసులేమాన్, త్రిపురమల్లు వెంకట రమణయ్యగారలు ఉపన్యసించారు

పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కొత్త వెంకటేశ్వర్లు వందన సమర్పణ గావించారు. గాంధీ సేవాసమితి కార్యాలయంలో, ఇతర సమాజాల వద్దను ఈయన పతాకవందనం గావించారు.

ఇంజనీరింగ్ కాలేజి, రవిట్యుటోరియల్ కాలేజి, జిల్లా పరిషత్తు, విద్యాసంస్థలు, అనేక సాంఘిక, వైజ్ఞానిక కళాసమితులు స్వాతంత్ర్య దినోత్సవాన్ని బ్రహ్మాండంగా జరుపుకొన్నవి

### నెల్లూరు

ప్రకాశభవన్‌లో సర్వోదయ హాలుపై శ్రీ అప్పల ఆంజనేయులు గుప్త వెంకట లక్ష్మీదేవిచే, స్వాతంత్ర్య దిన మహోత్సవం కనుల పండువుగా జరిపింప బడింది ఈ సందర్భమున విద్యుద్దీపాలంకరణతో భవనమంతయు వెలిగించబడినది. జాతీయగీతం ఆలపించబడినది. బీదలకు అల్పాహారం పంచబడినది. కుష్ఠురోగులకు పండ్లు పంచారు. స్థానిక శ్రీ అత్తి వరపు మోహనమ్మ స్కూలు బాలికలకు 500 మందికిన్ని ట్రైనింగ్ స్కూలు బాలబాలికలకు 200 మందికి మిఠాయి బహూకరించారు.

### విజయవాడ

స్వాతంత్ర్య దినోత్సవంనాడు ఉదయం పట్టణ కాంగ్రెసువారు, వివిధ మండల కాంగ్రెసులవారు పలుచోట్ల జాతీయ పతాకాలను ఆవిష్కరించి పిల్లలకు, పెద్దలకు పండ్లు, మిఠాయిలు పంచారు పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీమరుపిళ్ళనిట్టి పట్టణ కాంగ్రెసు కార్యాలయంమీద స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించి పతాక ప్రతిష్ఠచేశారు. కార్యకర్తల సమావేశం జరిపారు.

లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ కార్యాలయంమీద శ్రీ ఎ వెంకటరత్నం జాతీయ పతాకం ఎగురవేశారు.

శ్రీ జి.ఎస్. రాజు సౌత్ ఇండియా రిసెర్చి ఇన్‌స్టిట్యూట్‌లోనూ, శ్రీమంగళంపల్లి బాలమురళీ కృష్ణ సంగీత కళాశాలలోనూ, శ్రీకుందేరు సత్యనారాయణ న్యాయవాద సంఘంలోనూ డాక్టర్ బంధ్యాలదక్షిణమూర్తి సత్యనారాయణపురం ప్రాచ్యభాషాపాఠశాలలోనూ, శ్రీదోర్బలశేషాద్రిశాస్త్రి రామమోహన గ్రంథాలయంలోనూ శ్రీటి ఎస్. పార్థసారథి రైల్వేకార్యాలయంవద్దనూ ఇంజనీరింగ్ కాలేజీలోనూ జాతీయ పతాకాలు ఎగురవేశారు విద్యాసంస్థలు ప్రభుత్వకార్యాలయాలు ఈ రోజున అలంకరించారు. సభలు జరిపారు. ఆర్.ఎమ్.ఎస్. వై. డివిజన్‌లో శివరామకృష్ణయ్యర్. ఆకాశవాణి నిలయంలో శ్రీ టి శంకరన్ పతాక ప్రతిష్ఠచేశారు. మాంటెసోరీస్కూలు విద్యోదయ. శ్రీరాఘవయ్య ట్యుటోరియల్ కాలేజి శ్రీదుర్గాట్యుటోరియల్ కాలేజి, శ్రీవిజయ ట్యుటోరియల్ కాలేజి. శ్రీరామకృష్ణ ట్యుటోరియల్ కాలేజి, శ్రీభారత్ ట్యుటోరియల్ కాలేజిలలో ఈఉత్సవం జయప్రదంగా జరిగింది.

## లేఖావళి

### ప్రభుత్వ పాలసరఫరా: కొన్ని సూచనలు

ఆర్యా!

జంట నగరాలలో ప్రభుత్వము వారిచే నడిపింప బడుచున్న పాల సరఫరా స్కీమువల్ల ఏ కొద్ది ప్రాంతవాసులకో తప్ప మిగతవారికి లాభించడములేదు. దీనిని నగర వ్యాపినము చేసిన ప్రజలకు మిక్కిలి ఉపయోగకరముగ నుండగలదు. గత రెండు మాసములన్నరవరకు కూపను విధానమున పాలసరఫరా జరుగుచున్నది. ఇది బాగుగనే యున్నది. తదనంతరము ఈ విధానమును తీసివేసి రొట్టెపు విధానము (అనగా ఏరోజుడబ్బులు ఆరోజే యిచ్చి పాలను గ్రహించుట)ను ప్రవేశపెట్టిరి. ఇది ఏమాత్రము ప్రయోజనకరముగా లేదు. ప్రభుత్వమువారికి అనుకూలముగా నున్నను, ప్రజలకు మాత్రం ఇబ్బందిగానున్నది. ఈ విధానమును విదేశాలలో పరిశీలించి మనదేశములో ప్రవేశ పెట్టామనే అధికార వర్గుల సంతోషమేగాని మనదేశ పరిస్థితులకు తగినట్లుగాలేదు. ప్రోత్సాహకరమునగను, అభివృద్ధి సూచకములైన ప్రకటనలు మంత్రివర్యులు, పెద్దలు ఎందరు ఎన్నిసార్లు చేసిననూ అవి క్రియాత్మకముగ అనుకున్న ఫలితాలను సాధించలేక పోవుచున్నవి.

ఈ పాలసరఫరా స్కీమును విస్తృతము చేసి ప్రస్తుతమున్న ప్రాంతాలలోనేగాక మిగిలిన ప్రాంతములకు కూడ వ్యాప్తిజేసియు, మరల కూపను విధానమును ప్రవేశపెట్టి ప్రజోపయోగమునకు కృషిచేయాలని ప్రభుత్వము వారికి విజ్ఞప్తి చేస్తున్నాను

దీని బూతు ఒకటి ఆగాపురాలో (అనగా నాంపల్లి వాసులకు కూడ కొద్ది అందుబాటులోనుండేది.) దానిని అచటనుండి మార్చి "చార్ కందిల్" అను మరియొక ప్రదేశమునకు మార్చిరి. దీనివలన నాంపల్లిలో బూతులేక యిబ్బంది పడుటయేగాక మరీ దూరమైనందుకు కూడ కొద్ది పాటి శ్రమకు గురియగుచున్నారు. నాంపల్లిలో బూతు నొకటి నెలకొల్ప వలసినదిగా అధికారులకు దరఖాస్తు పెట్టినను, ఆలోచించుచున్నాము అని వారు సమాధానం చెప్పారు అది ఏర్పరచే వరకైనను ఈ బూతును పూర్వమున్న ప్రదేశముననే యుంచవలసినదిగా కోరుచున్నాను.

ఆంజనేయ శర్మ
నాంపల్లి

### మలయా చక్రవర్తి తీవ్ర అస్వస్థత

కౌలాలంపూర్, ఆగస్టు 18

మలయా చక్రవర్తి సుల్తాన్ ఆఫ్ సెలాంగర్ శీఘ్రంగా వ్యాధి పీడితుడైనట్లు నేడు ప్రకటించబడింది. ఆయన వయస్సు 62. గత ఏప్రిల్‌లోనే ఆయన సింహాసనానికి వచ్చాడు ఆగస్టు 6 వ తేదీనుండి ఆయనను విడిచిపెట్టకుండా జ్వరం వస్తున్నది.

శ్రీ భావానంద స్వామివారి నిర్యాణం

హైద్రాబాద్, ఆగస్టు 18

శ్రీ యతివర భావానంద స్వాములవారు ఆగస్టు 10 బుధవారము ఉదయము 8 గంటలకు శ్రీ పాండురంగాశ్రమములో స్వర్గస్థులైరి. వారి స్వస్థానం మెదక్ జిల్లా, గజవెల్లి తాలూకా మరుకూకు. వీరి అంత్యక్రియలు ఆగస్టు 20 నుంచి 22 వరకు జరుపబడును. శ్రీ స్వామివారు ఆధ్యాత్మిక చింతనా శాంతభావము, సర్వభూత సమత్వము, కుల మత భేదరహితులై వేలాది శిష్యసముదాయమును ఉద్ధరించిన గొప్పవిజ్ఞానవేత్త అని శ్రీ ఎం. శివనారాయణ తన సంతాప ప్రకటనలో తెలియజేస్తున్నారు.


24 వ సంయుక్త వారము!
గురుదత్స్
చౌధ్వీకా చాంద్
ప్రభాత్ హైద్రాబాద్.
3 ఆటలు:
3-15, 6-15 మరియు 9-30 గం॥
అలంకార్ సికింద్రాబాద్.
3-30, 6-30, 9-30 గం॥
జ్యోతి డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.
(Trupix)

నేడే చూడండి!
చందమామా వారి
సిపాయి కూతురు
తా॥ జమున, సత్యనారాయణ, గుమ్మడి, రమణారెడ్డి.
నూర్ మహల్
అంబర్‌పేట
ఆటలు: 3-30, 6-30, 9-30
(Nima)

సవరణ

పూర్వము యీపత్రికలో ప్రచురించబడియున్న డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్ సెంట్రల్ చాందాడివిజన్ ప్రకటనలో పేర్కొనబడిన స్టాండింగ్ కోపులు, సీవల్ కోపులు. పడియున్న కలప మొదలగు వాటి అమ్మకమును 1960 ఆగస్టు 8 నుండి 18 తేదీ వరకు గలదానిని ఇప్పుడు 1-9-1960 నుండి జరుపబడును.

14 వ వారము
కమాల్ అమ్రోహిస్
దిల్ అప్నా
ఔర్
ప్రీత్ పరాయి
రాయల్
హైద్రాబాద్
నేడు 3 ఆటలు: 3-15, 6-15, 9-30
హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.
—శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.
(Trupix)

10వ సంయుక్త వారము
సుఖీభవ వారి:
భక్త
శబరి
(తెలుగు)
విజయలక్ష్మి- అమీర్‌పేట
అమర్- చిల్కలగూడ
ఆటలు: 2-30, 6-00, 9-30 గం॥
హెచ్చుతరగతులకు అడ్వాన్సు బుకింగ్ మరియు
జి. ఆర్. టాకీస్- హన్మకొండ.
సుందర్ పిక్చర్స్ సర్క్యూట్ విడుదల.

4 వ సంయుక్త వారము
రాజ్‌కళా వారి సాంఘిక చిత్రము
ఏక్ కే బాద్ ఏక్
తా: దేవానంద్, నూతననటి శారద, తరల, ప్రభుదయాల్, ఎస్. కె. పేరిమ్, రాధాకృష్ణన్, హీరాలాల్.
పక్కీలాబాను భూపాలి, ఖవాలి కార్యక్రమం తన్మయులజేయును.
అశోక్ మనోహర్
హైద్రాబాదు సికింద్రాబాదు
ఆటలు: 3-30, 6-30, 9-30.
హెచ్చుతరగతులకు అడ్వాన్సు బుకింగ్.
మరియు ప్రీమ్ - రాయ్‌చూర్.
(Trupix) —ప్రకాశ్ పిక్చర్స్ విడుదల.

4 వ సంయుక్త వారము
పక్షిరాజా వారి
* విమల *
(తెలుగు)
సాగర్ & అజంతా
హైద్రాబాద్. సికింద్రాబాద్.
ఆటలు: 2-30, 6-00 మరియు 9-30 గం॥
హెచ్చుతరగతులకు అడ్వాన్సు బుకింగ్ గలదు.
మరియు రాజరాజేశ్వరి- వరంగల్.
(Trupix) —ఛమ్రియా విడుదల.

4 వ సంయుక్త వారము.
శ్రీకృష్ణసాయి ఫిలిమ్స్ వారి
వీరజగ్గడు
(తెలుగు)
మాటలు, పాటలు: ఆరుద్ర
సంగీతం: పామర్తి.
దర్శకత్వం: చంద్రకాంత్.
కమల్ చిత్రా
హైద్రాబాద్. సికింద్రాబాద్
ఆటలు: 3-15, 6-00 మరియు 9-30 గం॥
హెచ్చుతరగతులకు అడ్వాన్సు బుకింగ్.
మరియు లక్ష్మి - వరంగల్.
—పూర్ణా విడుదల.
(Nima)

6 వ సంయుక్త వారము
కడుపుబ్బ నవ్వించు కమ్మని హాస్యరస చిత్రము.
భార్గవి ఫిలిమ్స్
దేవాంతకుడు
(తెలుగు)
తా॥ ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి, ఎస్. వి. రంగారావు,
దర్శకత్వం: సి. పుల్లయ్య.
దీపక్ & మినర్వా
హైద్రాబాద్ సికింద్రాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30 గం॥
హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.
మరియు మార్కండేయ- వరంగల్. అశోక్ - నిజామాబాద్.
(Nima) —ఈస్టు ఇండియా రిలీజ్.

బిమల్ రాయ్ వారి
"ఫరఖ్" ప్రేక్షకుల ఆకర్షించు అద్భుత గాథాచిత్రము.
బిమల్ రాయ్ ప్రొడక్షన్స్
* ఫరఖ్ *
తా॥ సాధన, పసంత్ చౌదరి, మోతీలాల్.
నిర్మాత, దర్శకుడు: బిమల్ రాయ్,
సంగీతం: సలీల్ చౌదరి.
రాబోవు శుక్రవారము నుండి ప్రారంభం.
దిల్ షాద్ మినర్వా
హైద్రాబాద్ సికింద్రాబాద్
వైజాం, ఆంధ్రాకు డిస్ట్రిబ్యూటర్లు:-
—రషీద్ మెహత & కంపెని సికింద్రాబాద్.
(Nima)

సౌత్రన్ రైల్వే

## టెండరు నోటీసు

ఈ క్రింది పనులలో పాల్గొనవలసిన కాంట్రాక్టు కొరకు 6-9-1960 మధ్యాహ్నం 12.00 గంటల వరకు, సీల్డు టెండర్లు స్వీకరించబడును.

(ఎ) 30-9-1961 అంతమయ్యే గడువుకు రు. 50,000/- ఖరీదు గల మెయింటెనెన్సు, రిపేరుపనులు మరియు కొత్తపనుల నిర్వహించుట.
(బి) 30-9-1961 అంతమయ్యే గడువుకు పై పర్యాయము ప్రతిపనికి రు. 5,000/-లకు మించకుండా వస్తువుల సప్లయి.

| | డిపాజిట్ అంచనావిలువ | పైకము | వస్తువుల సరఫరా అంచనా విలువ | డిపాజిట్ పైకము |
|---|---|---|---|---|
| 1. | మద్ ఫేడ్ నుంచి ఆదిలాబాద్ మద్ ఫేడ్ మినహా మరియు ఆదిలాబాద్ కలుపుకొని. | 1,00,000/- | 2,500/- | 80,000 | 800/- |

(ఎ), (బి) లకు ప్రత్యేక కాతాలు, పేర్కొనవలెను. టెండరు ఫారములు, క్రింద సంతకము చేసిన పని కార్యాలయమునుండి టెండరు ఫారమునకు రు. 2/- చెల్లించిన 5-9-1960 మ॥ 12-00 గంటల వరకు పని రోజులలో పొందవచ్చును. ఈ పైకము వాపస్ ఇవ్వబడదు. ఇతర వివరములను డివిజనల్ సూపరింటెండింగ్ (ఇంజనీరింగ్), సెంట్రల్ రైల్వే, కార్యాలయము, సికింద్రాబాద్ నుండి పొందవచ్చును.

డివిజనల్ సూపరింటెండెంట్ (ఇంజనీరింగ్)
సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్.



## గొప్పవేలం అమ్మకము

నిజాం ప్రయివేట్ ఎస్టేట్ మేనేజింగ్ కమిటీ ఉత్తరువు ప్రకారము హైద్రాబాదు మునిసిపల్ హద్దులలోని తూడి బజార్ లోగల సారవంతము, ఫలసాయము నిచ్చుచున్న బాగ్ మామా గిలారాం అను 76 ఎకరముల భూమి అందుగల మూడు పక్కా బాడుగకు నూతులు, రెండు పక్కా నివాస యోగ్యమైన భవనములుగల స్థలము 28 ఆగస్టు 1960 తేదీ ఆదివారము ఉదయము గం॥ 11-00 లకు చేలంలో ఎక్కువ పాటదారుకు అమ్మబడును.

మరియు

ఆదేరోజు సా॥ 4-00 గంటలకు లాలాగూడ రైల్వేలైను సమీపమున "కోహి-మోలా ఆలీ"కి పోవు సిమెంట్ రోడ్ పైన, కీర్తిశేషులైన నవాబ్ మొయినుద్-దౌలా బాగ్, 1956 సి. ఎస్. నం. 7 లోగల సుల్తాన్ జహాన్ (బేగ్స్) జహీర్ యార్ జంగ్ హైకోర్టు ఉత్తరువు ప్రకారము అమ్మబడును. 8 ఎకరముల వైశాల్యపు భూమిలోగల నాలుగు గొప్ప ఒకటి మరియు రెండు అంతస్తుల బంగళాలు సారవంతమైనతోట, మంగుళూరు పెంకుటిల్లు ఒక వాడకపు నూతి గలిగినట్టిది ఒక లాటుగాను, సిమెంటు రోడ్ పైన బంగళాకు ఎదుగుగా ఒక ఎకరపు ప్లాటు ప్రత్యేకముగా ఎక్కువ పాటదారుకు అమ్మబడును.

వివరములకు సంప్రదించండి.

జె. మూసా అండ్ సన్స్
గవర్నమెంట్ అండ్ పబ్లిక్ ఆక్షనీర్.
దివాన్ దేవిడీ, ఫోన్ నెం: 5111,


# కటాంగా పైకి కాంగో సేనల్ని నడిపిస్తాం

## "ఒక వారం రోజులుచూసి భద్రతా సంఘ తీర్మానం తృప్తికరంగా లేకపోతే"- లుముంబా

లియోపాల్డువిల్లి, ఆగస్టు 18

కాంగో ప్రధాని పాట్రిస్ లుముంబా గతరాత్రి విలేఖరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ కాంగో సమస్యపై భద్రతా సంఘ తీర్మానము పూర్తి సంతృప్తికరంగా ఉంటేతప్ప లేకపోతే ఒక వారం లోగా కటాంగా పైకి కాంగో సేనల్ని నడిపిస్తానని పేర్కొన్నాడు.

ఒక ఆఫ్రికా స్నేహ రాజ్యం సహాయంతో కాంగో సేన కటాంగా మీదికి నడిపింపబడుతుందని కూడా లుముంబా అన్నాడు. అయితే ఆ ఆఫ్రికా స్నేహరాజ్యమేదో ఆయన చెప్పలేదు.

సమితి ఉన్నత కార్యదర్శి డాగ్ హామర్షెల్డును కాంగోలో ప్రవేశించనిస్తారా అన్న ప్రశ్నకు లుముంబా అనేక దినాల క్రితం తాను తటస్థ పరిశీలకుల్ని కాంగోకు పంపవలసిందిగా కోరానని ఆ పరిశీలకులతోపాటు హామర్షెల్డు వస్తే తప్పక స్వాగతమిస్తామని అన్నాడు.

లుముంబా తనకు యు. ఎన్. లో పూర్తి విశ్వాసం ఉన్నదంటూ హామర్షెల్డు మాత్రం భద్రతా సంఘ తీర్మానాలకు వ్యక్తిగతమైన వ్యాఖ్యలు చేస్తూ వచ్చాడన్నాడు.

భద్రతా సంఘానికి కాంగో ప్రతినిధివర్గం నేడు బయలుదేరుతున్నది.

లియోపాల్డువిల్లిలో ముగ్గురు బెల్జియమ్ గూఢచారులు పట్టుబడ్డారని బెల్జియమ్ రాజమాత్రం మంచి హృదయముకలవాడనీ కూడా లుముంబా ప్రస్తావించాడు.

నిన్న న్యూయార్క్-లో సమితి ఉన్నత కార్యదర్శి హామర్షెల్డును సోవియట్ ఉపవిదేశాంగ మంత్రి కుజనెట్సోవ్, టునీషియా ప్రతినిధి చెంగ్లిసింలు కలిసి కాంగో విషయం చర్చించారు.

## సరిహద్దులోదురాక్రమణలకూ - చర్చలకూ సంబంధంలేదు

—నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 18

ప్రధాని నెహ్రూ నేడు లోకసభలో శ్రీ పి. కె. దేవ్ ప్రశ్నకు జవాబిస్తూ నేఫా ప్రాంతంలో ఇటీవల భూభాగంపై మళ్ళీ చైనా దురాక్రమణ జరపడానికి ఇండో-చైనా సరిహద్దును గురించి వివరాల పరిశీలనపై ఉభయదేశాల ఉద్యోగులమధ్య చర్చలు జరగడానికే ఏమైనా సంబంధం ఉన్నట్టు తాను భావించడం లేదన్నారు.

సరిహద్దు దురాక్రమణలు ఒప్పందాలకు విరుద్ధంగా జరుగుతున్నప్పుడు సరిహద్దు చర్చలవలన ఎట్టి ప్రయోజనమైనా ఉంటుందా అని శ్రీ దేవ్ ప్రశ్నించారు.

చైనా దురాక్రమణలకు సంబంధించినంత వరకూ అవి విచారకరమైనవని నెహ్రూగా అన్నారు. చైనాకు ఆ విషయమై నిరసన తెలిపామనీ, యింకా జవాబు రాలేదనీ నెహ్రూగారు అన్నారు.

## బందిపోటు దొంగలచే ఇద్దరి అపహరణ

రు. 10 వేలుఇస్తే విడిచిపెట్టగలమని వరతు!

గ్వాలియర్, ఆగస్టు 18

గ్వాలియర్ సమీపంలోని ఉటేలా అనే గ్రామానికి చెందిన ఇద్దరిని రామ్ నాథ్ నాయకత్వంలోని బందిపోటు దొంగలుఅపహరించినట్లు తెలుస్తున్నది

దొంగలు గ్రామాన్ని గతరాత్రి చుట్టుముట్టి వారిని తీసుకొని పోయారట. రు. 10 వేలుఇస్తే వారిని వీడుదల చేస్తామని చెప్పారట.

## నెహ్రూ నిర్యుద్ధ సంధి, అయూబ్ సమష్టిరక్షణ ప్రతిపాదనలు ఒక్కటే

(శ్రీ) జయప్రకాశ్ నారాయణ

వ్యాఖ్యానం

ఇండోర్, ఆగస్టు 18

కొన్ని సంవత్సరాల క్రితం ప్రధాని నెహ్రూ ఇండియా-పాకిస్తాన్లమధ్య నిర్యుద్ధ సంధిని ప్రతిపాదించారు. ఆ తరువాత ఇప్పుడు పాక్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ ఇరుదేశాల సమష్టి రక్షణ ఒప్పందాన్ని కోరుతున్నాడు. ఈ రెండూ ఒక దానికొకటి పూరకములే అని గతరాత్రి సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ అన్నారు.

నిర్యుద్ధసంధి జరిగితే ఉభయ దేశాలూ బలాల్ని సమకూర్చుకొని దృఢపడుతాయి. అంటే గా లూ సమష్టి రక్షణ క్రిందికేజమ. అలాగే సమష్టి రక్షణ ఒప్పందమే కుదిరితే అది నిర్యుద్ధసంధి వంటిదే అని ఆయన వివరించారు. ఉభయ దేశాలమధ్య ఏదో రకంగా సాన్నిహిత్యం ఏర్పాటయ్యేట్లయితే పాకిస్తాన్ విదేశాంగ విధానం మారగలదని కూడా శ్రీ జయప్రకాశ్ భావించారు.

అగ్రకూటములతో సంబంధాలనే భారత విధానాన్ని ప్రస్తావించి భారత ప్రజలందరూ యించుమించు యూనియమై ఏకగ్రీవాభిప్రాయాన్ని కలిగి ఉన్నారని శ్రీ జయప్రకాశ్ అన్నారు. ఆ విధానాన్ని రూపొందించడంలో తాను భాగస్వామినన్నారు. ఈ విధానంలో తన కేమైనా విభేదాలుంటే అవి అమలుకు సంబంధించినవేగాని మూల సూత్రాలకు సంబంధించినవి కావు.

దేశాలు ప్రభుత్వ స్థాయిలోనేగాక ప్రజాస్థాయిలోకూడ పరస్పర సంబంధాల్ని కలిగి ఉండవచ్చు. పొరుగు దేశాలతో రాజకీయ, సైనిక ఒప్పందాలు కూడవనీ, అయితే వాటి చరిత్ర, సంస్కృతి, ప్రజల్ని గురించి బాగా తెలుసుకొని ఉండాలనీ ఆయన అన్నారు.

## న్యూయార్కు-ప్రత్తి

| | |
|---|---|
| న్యూయార్కు- ఆగస్టు 18 | |
| ప్రారంభం | 80 88 |
| ముగింపు | 80 95 |

## రాజకీయ బాధితుని నిర్వచనం

విస్తరించ బడాలని తెలంగాణ బాధితుల సభ అభ్యర్థన

హైదరాబాదు, ఆగస్టు 18

తెలంగాణ రాజకీయ బాధితుల నాల్గవసమావేశం ఆగస్టు 15న శ్రీరాఘవేంద్రశర్మ అధ్యక్షతలో జరిగింది. హైద్రాబాద్ నగర శాంతిభద్రతల కమిటీ అధ్యక్షుడు శ్రీ బి. రాందేవ్ పాల్గొని భోపన్నాసమిస్తూ తెలంగాణ రాజకీయ బాధితుల నిర్వచనం చాలా పరిమితంగా ఉందనీ, దాన్ని సరిచేయడానికి ప్రభుత్వం తగుచర్యను గైకొనాలనీ అన్నారు.

బాకిరలీ మిర్జా ప్రసంగిస్తూ ప్రభుత్వం ఒక పార్టీకే పరిమితమైన జ్ఞానాన్ని కలిగించరాదన్నారు. శ్రీ వందేమాతరం రామచంద్రరావు, (ఎం. ఎల్. సి) రాజకీయ బాధితుడ నేమాట నిర్వచనాన్ని విస్తరింప జేయాలన్నారు. ఇంకా పండిట్ నరేంద్రజీ, వినాయకరావు విద్యాలంకార్ (ఎం. పి.), కె. త్రిగుణాచార్ యాదవ్ ప్రభృతులు ప్రసంగించారు.

తెలంగాణ రాజకీయ బాధితుల రిలీఫ్ కమిటీకి హైద్రాబాద్ చంతల బస్తీ దగ్గరున్న రు. 40,000 విలువైన పెద్దస్థలాన్ని శ్రీ బద్రీ ప్రసాద్ వర్మ సోదరులు విరాళంమిచ్చారు. అక్కడ మహాత్మాగాంధీ నేచురోపతి కళాశాల భవనం నిర్మించ బడుతుంది.


ప్రకటన

హైద్రాబాదుజిల్లా ఇబ్రాహింపట్నం తాలూకా ఆరుట్ల గ్రామములో నాళ్ళ నాగయ్య గారి రంగయ్య పేరిటగల కింటిని మా అన్న రంగయ్య తల్లి లక్ష్మమ్మ అమ్మ జూపుతున్నారు. ఆ ఆస్తి జాయింటు ఆస్తి కావున ఎవరైనా కొన్నచో తాకట్టు పెట్టుకొన్నచో కష్టనష్టములకు వారే బాధ్యులు కాగలరు.

ఇట్లు
నాళ్ళ జగన్నాథం
కేరాఫ్ కాపర్తి లింగయ్య
గ్రేన్ మర్చెంట్, ఉస్మాన్ గంజ్,
హైద్రాబాద్.


## ఒక్కరాత్రి 7 అంగుళాల వర్షం

అలహాబాద్, ఆగస్టు 18

ఈ వర్షాకాలంలో మరెన్నడూ గమనించ దానికంటే ఎక్కువ వర్షం గత రాత్రి అలహాబాద్ లో పడింది. 7 అంగుళాల వర్షంతో గంగానదిలోని నీటిమట్టం 277 అడుగులకు పెరిగింది. గత ప్రమాదాన్ని సూచించే గుర్తుకు ఒకడుగే తక్కువ.

జిల్లాఅంతటా విపరీతమైన వర్షాలు పడినట్లు వార్తలు వచ్చినవి.


నేడే మ॥ 12-30 నుండి జమ్‌ఖుద్‌లో ప్రారంభం

అనంతశాంతనం ప్రసంగములోని అద్భుత దృశ్య వేళములు చిత్రించిన ఉత్తమ చిత్రోత్తమ చిత్రము.

ముకుల్ పిక్చర్స్ సమర్పించు ఆర్. ఎల్. సూరీస్

"సూపర్ మ్యాన్"

తా॥ నిరూపరాయ్, జైరాజ్, నీత, తివారి, రేణుమాకర్, హెలెన్.
(సూపర్ డాగ్ అండ్ గుఱ్ఱము).

| దర్శకత్వం: | సంగీతం: | లిరిక్స్: |
|---|---|---|
| అనంతశాంతనం | పర్వాగ్ మూలిక్ | ప్రేమ్‌ధవన్ |
| జమ్‌ఖుద్ మహల్ | | రాజేశ్వర్ |
| హైద్రాబాదు. | | సికింద్రాబాదు. |
| శుక్ర, శని, ఆదివారములు | | శుక్ర, శని, ఆదివారములు |
| 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30. | | 3 ఆటలు: 3-30, 6-30, 9-30 |

—మూవీస్ ప్రయివేట్ లిమిటెడ్ విడుదల.

(Trupix)



విశాలాంధ్రలో వినాయకచతుర్థి నాడు
ఆంధ్రప్రజలు 1960 సం॥ ఉత్తమచిత్రంగా నిర్ణయించిన
శాంతినివాసం నిర్మాతలు
సుందర్‌లాల్ నహాతా, టి. అశ్వద్ధనారాయణ
సమర్పించు

ఆగస్టు 26 విడుదల



శ్రీ ప్రొడక్షన్స్ వారి

అభిమానం

దర్శకుడు: సి. ఎస్. రావు

నాగేశ్వరరావు, నాగయ్య, రేలంగి, కె. వి. ఎస్ శర్మ, రమణారావు, నల్లరామమూర్తి, అల్లురామలింగయ్య
సావిత్రి, కాంచన, కృష్ణకుమారి, ఎస్. వరలక్ష్మి ....

సంగీతం ఘంటసాల * కెమెరా కమల్‌ఘోష్ * కళ అన్నామలై


Edited Printed and Published by N. Narotham Reddy M. A for the Golkonda Publications Ltd at the Golkonda Printing Press Hyderabad A. P.